తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

04 అక్టోబర్ 2024

సంపుటి : 02

సంచిక : 114

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## స్థానిక పోరుకు ఎన్నికల కమిషన్ సంసిద్ధత

- ఇందులో 82,04,518 పురుషులు, 85,28,573 మహిళలు
- ఓటర్ల తుది జాబితా విడుదల




హైదరాబాద్,

పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలో 12,867 పంచాయతీల్లో 1,67,33,584 మంది ఓటర్లున్నట్టు తెలిపింది. ఇందులో 82,04,518 పురుషులు, 85,28,573 మహిళలు, 493 ఇతరులు ఉన్నారని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో పురుషుల కన్నా మహిళలే అత్యధికంగా ఉన్నట్టు ఈసీ గణాంకాలు

-మిగతా 2 లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

- సింగిల్ బెంచ్ తీర్పు కొట్టివేత కుదరదన్న హైకోర్టు
- 24న వాదనలు వింటామని స్పష్టం చేసిన ధర్మాసనం

హైదరాబాద్,

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు మరో కీలక పరిణామం జరిగింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలన్న అసెంబ్లీ సెక్రటరీ అభ్యర్థనను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించింది. స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ విషయంపై ఈనెల 24న వాదనలను వింటామని తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ తరపున విజయం

-మిగతా 2 లో





## పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ రెడ్డి పాలన

- ఫార్మాసిటీ భూముల్లో రియల్ దందా
- మాజీమంత్రి హరీష్ రావు ఆరోపణ

హైదరాబాద్

రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. హైదరాబాద్ సమీపంలో ఫార్మాసిటీ కోసం 15 వేల ఎకరాలు మాజీ సీఎం కేసీఆర్ సేకరించారని గుర్తుచేశారు. ఫార్మాసిటీకి అన్ని

-మిగతా 2 లో



# క్రీడా యూనివర్సిటీ తో అందరికీ శిక్షణ ఇప్పిస్తాం



- క్రీడారంగానికి ప్రత్యేక ప్రోత్సాహం
- గడచిన పదేళ్లలో క్రీడారంగాన్ని విస్మరించారు
- ఒలింపిక్స్‌లో భారత్ పరిస్థితిని యువత ఆలోచించాలి
- యువతను సన్మార్గంలో నడిపేందుకు క్రీడలకు ప్రోత్సాహం
- సీఎం కప్ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు.

-మిగతా 2 లో



## వెనక్కి తగ్గిన మంత్రి కొండా సురేఖ

- వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడి
- బేషరతుగా క్షమాపణలు కోరుతూ ప్రకటన

వరంగల్, మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు వివాదాస్పదమవుతున్న వేళ.. ఆమె ఓ మెట్టు దిగొచ్చారు. అక్కినేని, సమంత కుటుంబానికి బాధించడం తన ఉద్దేశం కాదని ఆమె అన్నారు. ఈ మేరకు సమంత ఎక్స్ పోస్ట్‌కు మంత్రి సమాధానం ఇచ్చారు. సినీ రంగంలో సమంత ఎదిగిన తీరు తనకు ఆదర్శమన్నారు. 'మహిళా నాయకుల

-మిగతా 2 లో

## ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకు భూమి ఇవ్వాలి

- తగిన నష్టపరిహారం ఇవ్వకుంటే ఆందోళన తప్పదు
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఎంపి ఈటెల రాజేందర్

హైదరాబాద్,

ఓఆర్ఆర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) వరకు ప్రధానమైన నాలుగు రహదారులు విస్తరణ విషయంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం

-మిగతా 2 లో





## కొండా సురేఖపై క్రిమినల్ కేస్

నాంపల్లి కోర్టులో కేసు దాఖలు చేసిన నాగార్జున

హైదరాబాద్,

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై హీరో నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు నాంపల్లి కోర్టులో నాగార్జున పరువు నష్టం దావా వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా

-మిగతా 2 లో

# జైళ్లలో ఖైదీలందరినీ సమానంగా చూడాలి

- కులవివక్షకు స్వస్తి పలకాలి
- కులం ఆధారంగా పనుల కేటాయింపు అమానవీయం
- జైలు వ్యవస్థలో సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలి
- జైలు మాన్యువల్స్‌లో నిబంధనలు తక్షణమే సవరించాలి :
- రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ

జైళ్లలో కుల ఆధారిత వివక్షను భారత సర్వోన్నత న్యాయస్థానం తప్పుబట్టింది. ఆ వివక్షకు ముగింపు పలకాలని సుప్రీంకోర్టు తెలిపింది. ఖైదీలందరినీ సమానంగా చూడాలని వివరించింది. పలు రాష్ట్రాల జైలు మాన్యువల్స్‌లో వివక్షతో కూడిన నిబంధనలను తక్షణమే సవరించాలని ఓ తీర్పులో

-మిగతా 2 లో



## సంక్షేమ పథకాల కోసమే డీజీటల్ కార్డులు

- అందరికీ పథకాలు అందుబాటు కోసమే ఈ పథకం
- సిక్ విలేజ్ ప్రాంగణంలో ప్రారంభించిన సీఎం రేవంత్

హైదరాబాద్,

సంక్షేమ పథకాల అమలు కోసం డిజిటల్ కార్డులు అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిక్ విలేజ్ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న డిజిటల్ కార్డులను గురువారం

-మిగతా 2 లో



# క్రీడా యూనివర్సిటీతో అందరికీ శిక్షణ ఇప్పిస్తాం

(మొదటి తరువాయి)

సీఎం కప్ క్రీడా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ. రాబోయే రోజుల్లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు అకాడమిని ప్రారంభించి క్రీడాకారులందరికీ శిక్షణ ఇస్తామని తెలిపారు. చదువే కాదు.. క్రీడల్లో రాణించినా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. మతాలకు అతీతంగా దేశ ప్రతిష్ఠను పెంచేది క్రీడాకారులేనని సీఎం అన్నారు. ఏళ్ల క్రితం హైదరాబాద్‌లో ఏషియన్ గేమ్స్ సహా ఇతర క్రీడలు నిర్వహించారు. అప్పుడు హైదరాబాద్ దేశానికి ఆదర్శంగా నిలిచింది. కానీ, తెలంగాణ వచ్చిన తర్వాత క్రీడలను నిర్లక్ష్యం చేశారు. యువత డ్రగ్స్, గంజాయికి అలవాటు పడుతుంటే ఎంతో బాధపడ్డాం. కానీ, ప్రస్తుతం క్రీడలకు హైదరాబాద్ హబ్‌లా మారేలా కృషి చేస్తున్నాం. బాక్సింగ్‌లో రాణిస్తున్న నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం. క్రికెటర్ సిరాజ్‌కు ఉద్యోగం ఇచ్చి.. ఆర్థికంగా ఆదుకునే ప్రయత్నం చేశాం. గతంలో రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చిన క్రీడాకారుల కుటుంబాలను ఆదుకుంటాం. అండర్-17 క్రికెట్ టీమ్‌ను తెలంగాణ ప్రభుత్వం దత్తత తీసుకుంది. ఒలింపిక్స్‌లో భారత్ పరిస్థితిని యువత ఆలోచించాలి.



అందుకే తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. కులం, మతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ కలిసే చోటు క్రీడా మైదానాలు మాత్రమే అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 25 ఏళ్ల కింద క్రీడల్లో హైదరాబాద్ దేశానికే ఆదర్శంగా నిలిచింది.. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. గత ప్రభుత్వ హయాంలో క్రీడకారులను నిర్లక్ష్యం చేస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగాలు, ప్రోత్సాహకాలు ఇచ్చి గౌరవించామన్నారు. ఇదే ఎల్బీ స్టేడియంలో వేలాది మంది అభిమానుల మధ్య నేను ప్రమాణస్వీకారం చేశాను. నాపై అప్పుడు ఎలాంటి అభిమానం చుపించారో.. ఇప్పుడు అదే అభిమానం చూపించడం సంతోషంగా ఉంది. భవిష్యత్‌లో తెలంగాణ ని స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తాం. గతంలో జాతీయ, అంతర్జాతీయ పోటీలు జరిగేవి.. కానీ తెలంగాణ ఏర్పడ్డాక గత పదేళ్లలో క్రీడావ్యవస్థ దిగజారిపోయింది. చిన్నారులు మత్తు ముందుకు బానిసలు అవుతున్నారు. టాలెంట్ ఉన్నవాళ్లు ప్రతి గ్రామంలో ఉన్నారు.. వాళ్ళకి సరైన ప్రోత్సహం మేము అందిస్తాం. హైదరాబాద్ ఫుట్ బాల్‌కి తిరిగి పూర్వవైభం తీసుకొస్తాం. అండర్ -17 నేషనల్ ఫుట్ బాల్ టీమ్‌ని రాష్ట్ర ప్రభుత్వం దత్తత తీసుకుంటుంది.. వాళ్ళని అంతర్జాతీయ ప్లేయర్లుగా తీర్చిదిద్దుతాం. తెలంగాణలో త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని నిర్మించబోతున్నాం. కులమతాలకు అతీతంగా ఉండేవే క్రీడలు, క్రీడామైదానాలు. అందుకె పాడైపోయిన స్టేడియాలను సరికొత్తగా రేనోవేషన్ చేస్తున్నాం. త్వరలోనే ఎల్బీ స్టేడియాన్ని రేనోవేషన్ చేస్తాం. యువత మత్తు జోలికి పోకుండా.. క్రీడల్లోకి రావాలని కోరుతున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తన వ్యక్తిగత అనుభవాలను ప్లేయర్లతో పంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. కష్టపడితే ఏదైనా సాధించొచ్చని ఆటగాళ్లకు సూచించారు. ఇందుకు తాను, ప్రధాని మోడీనే నిదర్శమని వ్యాఖ్యానించారు.

# వెనక్కి తగ్గిన మంత్రి కొండా సురేఖ

(మొదటి తరువాయి)

పట్ల ఓ నాయకుడి చిన్నచూపు ధోరణి ప్రశ్నించాలన్నదే నా ఉద్దేశం. మీ మనోభావాలు దెబ్బ తీయాలని కాదు. స్వశక్తితో మీరు ఎదిగిన తీరు నాకు ఆదర్శం. మీరు కానీ, మీ అభిమానులు కానీ మనస్తాపానికి గురైతే నా వ్యాఖ్యలను ఉప సంహరించుకుంటున్నా. క్షమించండి' అంటూ సమంతకు ఎక్స్‌లో రీపోస్ట్ చేశారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తనపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో భావోద్వేగానికి గురైనట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఆయనపై విమర్శలు చేసే క్రమంలో అనుకోకుండా ఓ కుటుంబాన్ని ప్రస్తావించినట్లు చెప్పారు. హనుమకొండలో ఆమె మీడియాతో మాట్లాడారు. తనకు ఎవరిమీద వ్యక్తిగత ద్వేషం లేదన్నారు. ఆ కుటుంబ సభ్యులు పెట్టిన పోస్టు చూసి చాలా బాధపడినట్లు తెలిపారు. ఏ విషయంలో నేను బాధపడ్డానో.. ఆ విషయంలో మరొకరిని నొప్పించానని తెలిసి వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకున్నాను. నేను పడిన బాధ వేరేవాళు పడకూడదని ఈ నిర్ణయం తీసుకున్నాను. అప్పుడే దీనిపై స్పందిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశాను. కేటీఆర్ విషయంలో మాత్రం తగ్గేది లేదు.. ఆయన క్షమాపణ చెప్పాల్సిందే. ఆయనే చేసిందంతా చేసి నన్ను క్షమాపణ చెప్పమనడం.. దొంగే.. దొంగా దొంగా అన్నట్లుగా ఉంది. కేటీఆర్ లీగల్ నోటీసుపై న్యాయపరంగా ముందుకెళ్తాం అని కొండా సురేఖ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్‌ని ఉద్దేశిస్తూ అక్కినేని ఫ్యామిలీతో ముడిపెడితూ.. కొండా సురేఖ సమంత విడాకుల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కింగ్ నాగార్జున తీవ్రంగా ఖండిస్తూ.. అబద్దాలుగా కొట్టిపారేశారు. తాజాగా సమంత కూడా ఇన్‌స్టా వేదికగా మంత్రికి సమాధానమిచ్చింది.

# జైళ్లలో ఖైదీలందరినీ సమానంగా చూడాలి

(మొదటి తరువాయి)

న్యాయస్థానం ఆదేశించింది. జైళ్లలో ఖైదీలను వారి కులంతో సంబంధం లేకుండా సమానంగా చూడాలనీ, కులం ఆధారంగా పనిని వేరు చేసే, కేటాయించే పద్ధతులను రద్దు చేయాలని తెలిపింది. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఖైదీలను కులం ఆధారంగా విభజించటం, కులాన్ని బట్టి పని పంపిణీ, వారికి వేర్వేరు వార్డుల కేటాయింపు పద్ధతిని తప్పుబట్టింది. అలాంటి పద్ధతులను తొలగించటానికి జైలు ప్రొటోకాల్‌లో తక్షణ మార్పులను తప్పనిసరి చేస్తూ న్యాయస్థానం రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఖైదీల పట్ల అసమానంగా ప్రవర్తించటానికి కులాన్ని కులాన్ని సమర్థించలేమని కోర్టు నొక్కి చెప్పింది. ఖైదీలందరికీ వారి కులాలతో సంబంధం లేకుండా, జైలు వ్యవస్థలో సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని ఆదేశించింది. మురుగు కాలువలు, ట్యాంకులు శుభ్రపర్చటం వంటి ప్రమాదకర పనులు చేయటానికి కొంత మంది ఖైదీలను వారి కులం కారణంగా అప్పగించటం అమానవీయం, అన్యాయమని వివరించింది. ఈ తీరును న్యాయస్థానం ఖండించింది. ఇలాంటి వివక్షాపూరిత పద్ధతులను కొనసాగించే రాష్ట్ర జైలు మాన్యువల్స్‌ను మూడు నెలల్లోగా సవరించాలని ధర్మాసనం తన ఉత్తర్వుల్లో పేర్కొన్నది. కులం ఆధారంగా స్వీపర్లను ఎంపిక చేయటం, శుభ్రపరిచే విధులను కేటాయించటాన్ని కూడా కోర్టు నిషేధించింది. ఇది వాస్తవ సమానత్వ ఉల్లంఘన అని వివరించింది. కాగా, జైళ్లలో కుల ఆధారిత వివక్షను పరిష్కరించటానికి పోలీసులు, జైలు అధికారులు చురుకుగా పని చేయాలనీ, ఇప్పటికే ఉన్న అసమానతలను సరిదిద్దటానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. సామాజికవేత్తల హర్షం కొన్ని రాష్ట్ర జైలు మాన్యువల్స్‌లో తీవ్రంగా ఉన్న కుల ఆధారిత వివక్షను ఎత్తి చూపుతూ మహారాష్ట్రలోని కళ్యాణ్ నివాసి సుకన్య శాంత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై ప్రతిస్పందనగా ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది. జైలు వ్యవస్థలో కుల ఆధారిత వివక్షను నిర్మూలించటం, ఖైదీలందరి గౌరవం, హక్కులను నిర్ధారించటం కోసం ఈ తీర్పు ఒక ముఖ్య అడుగుగా పరిగణించబడుతుందని సామాజికవేత్తలు అంటున్నారు. కుల సమానత్వం, గౌరవం కోసం జరుగుతున్న పోరాటంలో ఈ తీర్పు ఒక ముఖ్య మైలురాయిని సూచిస్తుందనీ, ఏ వ్యక్తీ వివక్షకు గురి కాకూడదనే ఆలోచనను

# కొండా సురేఖపై క్రిమినల్ కేస్

(మొదటి తరువాయి)

కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ నాగార్జున న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో నాగార్జున కోరారు. శుక్రవారం నాగార్జున పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపే అవకాశం ఉంది. 'మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు అసంబద్ధం. అబద్ధం' అని సినీ నటుడు అక్కినేని నాగార్జున ఇప్పటికే ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. 'రాజకీయాలకు దూరంగా ఉండే సినీప్రముఖుల జీవితాలను, మీ ప్రత్యర్థులను విమర్శించేందుకు వాడుకోకండి.. సాటి మనుషుల వ్యక్తిగత జీవితాలను గౌరవించండి' అని సూచించారు. సురేఖ వ్యాఖ్యలను బుధవారం ఎక్స్ వేదికగా ఆయన ఖండించారు. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మంత్రి కొండా సురేఖ వాఖ్యలు తమ కుటుంబం పట్ల, చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధమని, అబద్ధమని తేల్చిచెప్పారు. తక్షణమే ఆమె తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన అసంబద్ధ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి సినీనటుడు అక్కినేని నాగార్జున సతీమణి, నటి అకినేని అమల ఫిర్యాదుచేశారు. తన కుటుంబంపై సురేఖ అసత్య ఆరోపణలు చేశారని మండిపడ్డారు. రాజకీయ వివాదాల్లోకి తమను లాగవద్దని, తన భర్త గురించి నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటని ఘాటుగా స్పందించారు.

# ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకు భూమి ఇవ్వాలి

(మొదటి తరువాయి)

లేదా భూమి కేటాయించాలని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భూ నిర్వాసితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు. పేద రైతుల స్థలాలను గుంజుకుని రైతులను బిచ్చగాళ్లను చేస్తానంటే ఎవరు ఊరుకోరని ఆయన హెచ్చరించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని అన్నారు. హైదరాబాద్ ధర్నాచౌక్‌లో ట్రిపుల్ ఆర్ రోడ్డు విస్తరణ సందర్భంగా భూనిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థలాలు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయంగా స్థలాలు, ఆర్థిక సహకారాన్ని అందించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ట్రిపుల్ ఆర్ చుట్టుపక్కల ఉన్న రైతులం తా పెద్ద సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నాలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్,బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎంపీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఐక్యవేదిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం, స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా రైతులను పట్టించుకోకుండా బిచ్చగాళ్లను చేస్తామంటేఎవరూ ఊరుకోరని ఈటల రాజేందర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులకు తన వంతు న్యాయం చేస్తానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.

# స్థానిక పోరుకు ఎన్నికల కమిషన్ సంసిద్ధత

(మొదటి తరువాయి)

చెబుతున్నాయి. ఇదిలా ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం వార్డులు, పంచాయతీల రిజర్వేషన్ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. రిజర్వేషన్ల పక్రియ కొలిక్కి వస్తేనే ఎన్నికల నిర్వహణకు అడుగులు ముందుకు పడే అవకాశం ఉంది. కులగణన పూర్తి చేసిన తరువాతే రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీంతో కులగణన పూర్తయి, రిజర్వేషన్లు ఖరారయ్యాకే ఎన్నికలు జరగనున్నాయి.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

(మొదటి తరువాయి)

సాధించి అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సహా పలువురు వేసిన పిటిషన్ హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. నెల రోజులు క్రితం సెప్టెంబర్ 9న విచారణ సందర్భంగా అసెంబ్లీ సెక్రటరీకి, స్పీకర్‌కు సూచనలు చేసింది. నెల రోజుల్లో నిర్ణయం తీసుకొని షెడ్యూల్‌ను బెంచ్ ముందు ఉంచాలని ఆదేశించింది. లేకుంటే సుమోటోగా తామే ఓ నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసెంబ్లీ సెక్రటరీ హైకోర్టు డివిజన్ బెంచ్‌కు వెళ్లారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరారు. ఇప్పటికిప్పుడు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం కుదరని చెప్పేసింది. తదుపరి వాదనలు 24న వింటామని పేర్కొంది. హైకోర్టులో ఏప్రిల్‌లో పిటిషన్ వేసే నాటికి బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు పార్టీ మారారు. వాళ్లపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఆగస్టు 7న వాదనలు పూర్తి అయ్యాయి. తర్వాత తీర్పును హైకోర్టు సింగిల్ బెంచ్ రిజ్వర్ చేసింది. సెప్టెంబర్ 9న సోమవారం నాడు తీర్పు వెలువరించింది. ఏప్రిల్ తర్వాత మరికొందరు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలా వెళ్లి వచ్చిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పీఏసీ ఛైర్మన్‌గా కూడా చేయడం ఈ మధ్య కాలంలో పెను వివాదానికి కారణమైంది. ఆ టైంలో కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తీవ్ర వార్ నడిచింది. తాను ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటూ అరికెపూడి వాదిస్తుంటే...లేదు పార్టీ మారుతున్నట్టు కండువా కూడా మార్చుకున్నారని ఆరోపిస్తూ వస్తోంది బీఆర్ఎస్. ఈ వివాదాలు నడుస్తుండగానే అసెంబ్లీ సెక్రటీ అభ్యర్థను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించడంతో తర్వాత ఏం జరగనుందనే ఆసక్తి మొదలైంది.

# పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ రెడ్డి పాలన

(మొదటి తరువాయి)

అనుమతులు వచ్చిన చోట ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు.. దీని కోసం రేవంత్ ప్రభుత్వం పచ్చని పొలాలు లాక్కుంటుందని ఆరోపణలు చేశారు. 'రేవంత్ రెడ్డి నువ్వు రియల్ ఎస్టేట్ బ్రోకర్ వా.. లేక ముఖ్యమంత్రివా' అని సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మూడు, నాలుగు వేల ఎకరాల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేసి.. మిగిలిన 10 వేల ఎకరాలను ప్లాట్లు చేసి అమ్మే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. బంగారం లాంటి పంట పండే భూముల్లో ఫార్మాసిటీ ఎందుకని నిలదీశారు. మూసీ సుందరీకణ పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ' గరీబీ హఠావో' అంటే రేవంత్ కిసాన్ హఠావో' అంటున్నారని విమర్శలు చేశారు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని అడిగారు. వరంగల్ డిక్లరేషన్‌లో అసైన్డ్ భూములను పట్టా భూములు చేస్తానని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ముందు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ ఇప్పటికైనా స్పందించు.. రేవంత్‌కు మొట్టికాయలు వేసి హామీలు అమలు చేయించాలని కోరారు. బతుకమ్మ పండుగ వచ్చినా రైతుబంధు రాలేదని ఎద్దేవా చేశారు.రుణమాఫీ పేరుతో దేవుళ్లనూ రేవంత్ మోసం చేశారని ÷ర్ అయ్యారు. న్యాల్‌కల్ మండలంలో తలపెట్టిన ఫార్మాసిటీ భూ సేకరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# సంక్షేమ పథకాల కోసమే డీజీటల్ కార్డులు

(మొదటి తరువాయి)



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కుటుంబ డిజిటల్ కార్డులు ప్రవేశపెట్టినట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో రేషన్‌కార్డు కోసం పదేళ్లు ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ అధికారంలో ఉంటే రేషన్‌కార్డు రాదని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని తెలిపారు. కొత్త రేషన్‌కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదని అన్నారు. ప్రతి పేదవాడికి ఈ కార్డు ఇవ్వాలన్న లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు కుటుంబానికి రక్షణ కవచమని అన్నారు. కార్డులో కుటుంబానికి సంబంధించిన వివరాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ గుర్తింపు నెంబర్ ఇచ్చి పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఆస్పత్రి రిపోర్టులు కూడా కార్డులోనే డిజిటల్‌గా ఉంటాయని చెప్పారు. పేదలకు సులభతరమైన సంక్షేమం అమలు చేయడమేతమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. 239 చోట్ల డిజిటల్ కార్డుల పథకం పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**-నిరుద్యోగులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహణ...**
**-యువతి, యువకులు బయోడేటా ఫామ్ తో పాటు జిరాక్స్ సర్టిఫికెట్లతో హాజరు కావాలి...**
**-కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ ...**




**తరంగాలు ప్రతినిధి/కేసముద్రం:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 8న ఏ.బి ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ట్రెడ్జ్ ఐటీ గ్రూమింగ్ ఎక్సలెన్స్ కంపెనీ సౌజన్యంతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 40కి పైగా కంపెనీలకు చెందిన హెచ్ఆర్ లు పాల్గొంటారని, రెండు వేలకు పైగా ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని చెప్పారు. ఉద్యోగానికి ఎంపికైన వారికి నెలకు కనీస వేతనం 12 వేల నుంచి ఉంటుందన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిప్లమో, ఐటిఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ అండ్ ఫార్మసీ మొదలగు విద్యార్హత కలిగిన యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై కోరారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు వాల్ పేపర్ లోని స్కానర్ ద్వారా స్కాన్ చేస్తే బయోడేటా ఫామ్ ఉంటుంది అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మెగా జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు తమ బయోడేటా ఫామ్ తో పాటు విద్యా అర్హతలకు సంబంధించిన జిరాక్స్ సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని ఎస్సై తెలిపారు.

## ఎమ్మెల్యే కడియం ను కలిసిన ఐ తమ్మడపల్లి మహిళలు



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :** మండల కేంద్రంలోని తమ్మడపల్లి( ఐ) గ్రామంలోని మహిళలు మా గ్రామానికి బస్సు సౌకర్యం అలాగే రోడ్డు సౌకర్యం కాసనా తండా నుండి కునూరు బ్రిడ్జ్ వరకు రోడ్డు కావాలని ఎమ్మెల్యేను అడగడం జరిగింది. దానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సానుకూలంగా స్పందించి త్వరలో ఈ పనులు ప్రారంభిస్తానని హామీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ అనిత సుధాకరబాబు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనటం జరిగింది

## నేడు జరిగే పిడిఎస్యు 50 వసంతాల సభను జయప్రదం చేయండి

**-పూర్వ పిడిఎస్యు నాయకులు జనార్దన్ రాజ్, సోమారపు ఐలయ్య**




**తొర్రూర్ - తరంగాలు**
పిడిఎస్యు తొర్రూర్ డివిజన్ కార్యదర్శి గొడిశాల మనోజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జనార్దన్ రాజ్, ఐలయ్య మాట్లాడుతూ అక్టోబర్ 4వ తారీఖున మహబూబాద్ జిల్లా కేంద్రంలోని ఐటిడిఏ భవన్ లో జరిగే పిడిఎస్యు 50 వసంతాల సభను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. జార్జిరెడ్డి ఉద్యమ స్ఫూర్తితో విద్యార్థుల పక్షాన, పీడిత తాడిత ప్రజల పక్షాన నిలబడి నేటికీ 50 వసంతాలు పూర్తిచేసుకుని పరలోత్సవ జరుపుకుంటున్న సందర్భంగా నేటి సభలో విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ పిడిఎస్యు నాయకులు నారాయణ ,ఉమా తదితర నాయకులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమానికి రోజుకు16 గంటలు పని చేస్తున్న కృషివలుడు సీఎం రేవంత్ రెడ్డి

**-టీపీసీసీ గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్...**



**తరంగాలు ప్రతినిధి /వరంగల్:** కొత్త పథకాలతో ప్రజల్లో నమ్మకం పెంచేందుకు ప్రజా సంక్షేమానికి రోజుకు 16 గంటలు పనిచేస్తున్న కృషివలుడు సీఎం రేవంత్ రెడ్డి అని టీపీసీసీ గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ కొనియాడారు. అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు సీఎం రేవంత్ రెడ్డి చేశారన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు. హైడ్రా, మూసి ప్రక్షాళన అంశాల్లో బారాస, భాజపా లు దుర్మార్గపు ప్రచారం చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ, పార్టీ శ్రేణులు వాటిని ఎక్కడికక్కడ తిప్పికొడుతూ వాస్తవ పరిస్థితులను వివరించాలని వెంకట రమేష్ గౌడ్ తెలిపారు.

## కొనుగోటి రాములమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన...

**-నల్లమోతు సిద్దార్ధ**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణము రెడ్డి కాలనీ 20 వ వార్డుకు చెందిన కొనుగోటి రాములమ్మ వృద్ధాప్యంలో స్వర్గస్తులయినారు. స్థానిక నాయకులు ద్వారా విషయం తెల్సుకున్న మిర్యాలగూడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ యువనాయకులు నల్లమోతు సిద్దార్ధ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగడా సంతాపాన్ని తెలిపారు. వారి వెంట మాజీ ఏఎంసీ వైస్ ఛైర్మన్ యడవెల్లి శ్రీనివాస రెడ్డి, మాలి ధర్మపాల్ రెడ్డి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎండి. షోయబ్, యర్రమళ్ళ దినేష్, కోల రామస్వామి, రామవతరం, సచిన్ నాయక్, రాజ్ కుమార్, కందగట్ల అశోక్, శ్యామ్ చిలుకూరి, రామకృష్ణ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## కృత్రిమ కాలు ఏర్పాటుకు ఏజేఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**-ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వలిగొండ గ్రామానికి చెందిన జోర్క వెంకటేశం ఇటీవల అనారోగ్య కారణాల వల్ల కాలులో రక్తం గడ్డ కట్టి ఇన్ఫెక్షన్ సోకడంతో ఒక కాలు తీసివేయగా సమాచారం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి అక్కడే కూర్చుని డాక్టర్లకి ఫోన్ చేసి మాట్లాడి, బాధితుడికి మనోధైర్యాన్ని చెప్పి కృత్రిమ కాలు ఏర్పాటుకు ఎంత ఖర్చైనా తాను భరిస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా తాను జీవన భృతి పొందేందుకు సహకరిస్తానని తెలిపారు. బాధితుని తల్లిదండ్రులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సాయిని యాదగిరి విక్రమ్ గనేబోయిన నరసింహ ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల అనాధాశ్రమానికి డాక్టర్ లక్ష్మీ వీరమల్లు దంపతుల చిరు సహకారం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
కని పెంచిన పెద్దల జ్ఞాపకా ర్థం వృద్ధుల అనాధాశ్రమంలో అన్న ప్రసాదం కోసం డాక్టర్ లక్ష్మి వీరమల్లు దంపతుల చిరు సహకారం. ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా డాక్టర్ లక్ష్మీవీరమల్లు దంపతులు స్థానిక భారతి మాతా అనాద ఆశ్రమంలో ఉన్న సుమారు 60 మంది వృద్ధులకు భోజనం సమకూర్చు అవసరం కోసం నగదు రూపేణా చిరు సహాయం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ వీర మల్లు దంపతులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మేము వృద్ధుల మరియు అనాద చిన్న పిల్లల ఆశ్రమములలో మా శక్తి మేరకు చిన్న చిన్న సహాయం అందిస్తూ తెలిసిన మిత్రుల సహకారంతో కరోనా సమయంలో కూడా అనేక అనాద ఆశ్రమలలో మావంతు చిరు సహకారం అందిస్తూ ఉన్నాం అన్నారు. అలాగే వీలైనంతలో ప్రతీ ఒక్కరూ ఈ వైపు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆశ్రమ నిర్వాహకులు ఆశ్రమంలో ఉన్న వృద్ధులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిరుపేద కుటుంబానికి రూ. 10వేలు ఆర్థిక సహాయం

**-దాతల సహాయం మరువలేనిది అబ్బు సతీష్...**



**తరంగాలు/ కన్నాయిగూడెం**
ఏటూరునాగారం మండలం శంకరాజుపల్లి గ్రామానికి చెందిన మంతెన మానస, సుమన్ దంపతుల చిన్న కుమారుడు గగన్ (3 సం.లు) పాముకాటుకు గురై ఎంజిఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. తండ్రి మంతన సుమన్ దీన స్థితిలో సహాయం కోరగా ముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో దాతల సహాయంతో దహన సంస్కారాలకు పది వేయిల రూపాయలు ఎం జి ఎం హాస్పిటల్ లో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ నిధి సభ్యులు ఎండి ఫైజోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి అండగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**-కడియం ఫౌండేషన్ ద్వారా మెడికల్ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత**



**తరంగాలు ప్రతినిధి /ధర్మసాగర్:**
ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామానికి చెందిన చిట్యాల నితిన్ మహబూబాబాద్ లోని మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. కళాశాల ఫీజు చెల్లించే ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి రావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కడియం ఫౌండేషన్ ద్వారా కళాశాల ఫీజు నిమిత్తం మెడికల్ విద్యార్థి చిట్యాల నితిన్ కు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడంతో పాటు పేద ప్రజలకు సేవ చేయాలని సూచించారు. దింతో తన పరిస్థితిని అర్థం చేసుకొని ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, కడియం ఫౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దాతల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం

**-వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న గౌడ్.**



**తరంగాలు న్యూస్ తొర్రూర్....**
తొర్రూరు మండలము, వెంకటాపురము గ్రామములో తెలంగాణ సాంప్రదాయాలు సంస్కృతిని భావితరాలకు తెలియ జేసేల వెంకటాపురం గ్రామంలో వెంకటాపురం సేవా ట్రస్ట్ కు ప్రతినెల దాతలు అందిస్తున్న సహకారంతో వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్నగౌడ్ ఆధ్వర్యంలో ఎంగిలి పూల-(మొదటి రోజు) బతుకమ్మ పండుగ రోజున ఉత్తమ బతుకమ్మలుగా గెలుపొందిన మహిళలు బొలగాని సోమలక్ష్మి, పుప్పాల మంగమ్మ, మద్దెల సుశీలకు నగదు బహుమతులు కొండ యాకన్న గౌడ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండ యాకన్నగౌడ్, మాట్లాడుతూ., ప్రతి సంవత్సరం వెంకటాపురము గ్రామములో సేవా ట్రస్ట్ ద్వార బతుకమ్మ పోటీలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు, యువతులు, చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆడుతూ, పాడుతూ., బతుకమ్మల చుట్టు చిన్న, పెద్ద తేడా లేకుండ నృత్యం చేస్తూ సంబరాలు చేశారు. వెంకటాపురము గ్రామము లో దాతల సహకారంతో ఎన్నో సంవత్సరములుగా సేవా కార్యక్రమాలు ట్రస్టు ద్వార చేయడం జరిగిందని. ప్రతి ఒక్కరూ సేవా భావంతో దాతలుగా ముందుకు వచ్చి మరెన్నో కార్యక్రమాలు చేయాలని కోరడం జరిగింది. సేవా ట్రస్ట్ కు ప్రతినెల దాతలు అందిస్తున్న సహాయ, సహకారాలు ఎల్లప్పుడు కొనసాగాలని కోరుకుంటూ.,గ్రామ ప్రజల తరఫున, ట్రస్ట్ తరపున ధన్య వాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు,వెంకటాపురం గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోకారం చెరువును మినీ రిజర్వాయర్ గా ఏర్పాటు చేయాలి

-గోదావరి జలాలతో నింపాలి

-ఎండీ జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన రామసముద్రం చెరువును మినీ రిజర్వేయర్ గా చేసి గోదావరి జలాలతో నింపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్అన్నారు. బుధవారం రోజున గోకారం సిపిఎం 14వ మహాసభ సిర్పంగి శ్రీరాములు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఎండి జహంగీర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ గోకారం గ్రామంలో ఉన్న చెరువు ధ్వారా నార్కట్పల్లి వరకు సాగునీరు అందించడానికి ఉపయోగపడుతున్న పరిస్థితి ఉన్నది. కానీ చెరువు లోతు తగ్గిపోవడం వలన నీటి సామర్థ్యం తగ్గి కింది గ్రామాలకు సంబంధించిన రైతులకు సాగు నీరు అందే విషయంలో ఇబ్బందిజరుగుతుందని వారు అన్నారు. అదేవిధంగా ధర్మారెడ్డి పెల్లి కత్వా నుండి గోకారం చెరువు వరకు ఉన్నటువంటి తూములకు డోర్లు లేకపోవడం వల్ల, మధ్య మధ్యలో ఉన్నటువంటి కల్వర్టులు కూలిపోవడం వలన నీరు సాఫీగా రావడానికి అంతరాయం ఏర్పడుతుందని వెంటనే ధర్మారెడ్డి పెల్లి నుండి గోకారం చెరువు వరకు కాల్వకు సంబంధించిన తుమ్ డోర్లు,కల్వర్టుల నిర్మాణం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడి ప్రాంతానికి సంబంధించిన రైతంగం పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడి జీవనంకొనసాగిస్తున్నారు. మూసి నీటిని ఉపయోగిస్తున్న పరిస్థితి ఉంది. కానీ ఆ మూసి నీరు పూర్తిగా కలుషితం కావడం వల్ల దాంతోపండించినటువంటి పంట తినడం వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తింటున్నాయని పక్కనేవెళుతున్నటువంటి గోదావరి జలాలను గోకారం చెరువులోకి నింపి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరిబాలరాజ్, సిపిఎం జిల్లా కమిట సభ్యులుమద్దెలరాజయ్య,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,సిపిఎం మండల నాయకులు తుర్కపల్లి సురేందర్,కవీడే సురేష్ పబ్బునారాయణ, నారీ జంగయ్య నారి రామస్వామి, పబ్బు యాదగిరి దేశపాక బాబు,రావుల ఈశ్వరయ్య గంజి శ్రీనివాస్,తొర్పునూరి శంకరయ్యతదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..





**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**
పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో శ్రీ దేవి శరన్నరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవిని ప్రతిష్టాధించారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అదితిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల,దుర్గాదేవి కమిటీ సభ్యులు, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూమికీ,భూక్తికీ,విముక్తికీ నూతన ప్రజా స్థానిక విప్లవమే ఏకైక మార్గం.

-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు




**తరంగాలు/ తొర్రూర్:**
భూమికీ,భూక్తికీ,విముక్తికీ నూతన ప్రజా స్థానిక విప్లవమే ఏకైక మార్గం అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు అన్నారు. తొర్రూరు మండలం మాటేడు గ్రామంలో 12 కుటుంబాలు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సాయిలు సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ నిరంతరం పేదల పక్షాన పోరాడుతున్న సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ చేరడం ద్వారా ప్రజా పోరాటాలను బలపరచడమే అని అన్నారు. నీళ్లు నిధులు నియామకాల పేరుతో సాధించుకున్న పది సంవత్సరాలు తెలంగాణలో రాష్ట్రంలో ఇంకా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని నేడు చదువుకున్న వారికి ఉద్యోగాలు లేక ఆకలితో అలమటిస్తున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యం ,ఉపాధి, అవకాశాల కల్పనలో ప్రజల్ని ఆదుకోవాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను ఆదుకోవాలని వారికి ప్రత్యేక గుర్తింపు నివ్వాలని ఉద్యమ కాలంలో జైలు జీవితం కేసులు నిర్బంధాలు అనుభవించినటువంటి ఉద్యమకారుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఇప్పుడున్న ప్రభుత్వం హామీలు ఇచ్చినప్పటికీ అమలుకు పూనుకోవడం లేదని ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమకారుల పట్ల ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాటేడ్లు చేరిన వారు లింగాల లింగాచారి, శివరాత్రి యాకయ్య, గిరిశెట్టి వెంకన్న, వల్లపు శ్రీకాంత్, సూర సోమయ్య, మహంకాళి అనీల్, మహంకాళి అజయ్, వల్లపు వెంకన్న, వల్లపు చిన్న సాయిలు, నాగ బోయిన సంపత్, వల్లపు పెద్ద సాయిలు తదితరులు చేరారు.

## శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవములు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ తేదీ 3-10-2024 గురువారం నుండి 12-10-2024 విజయదశమి వరకు శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరపడానికి ఏర్పాట్లు పూర్తిచేసినట్లు దేవాలయ కమిటీ తెలిపింది. ఈ సంవత్సరం 20వ వార్షికోత్సవం సందర్భంగా, దేవాలయ ఉత్తర భాగంలో నాలుగు లక్షల రూపాయలతో నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి, వాటిని ప్రత్యేకంగా ప్రారంభించారు. దేవాలయ సన్నిధిలో 50 మంది భక్తులు భవానీ దీక్ష చేపట్టగా, ఈ కార్యక్రమం గురుభవాన్ని కొమ్మన పట్టాభిరామ్ ఆధ్వర్యంలో జరిగింది. భవాని నగర్ దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమంగా 'అగ్నిగుండాలు' నిర్వహించబడతాయి, ఈ కార్యక్రమం 7-10-2024 సోమవారం నాడు జరగనుంది. అదే రోజున, అమ్మవారి సన్నిధిలో అన్నసంతర్పణ కార్యక్రమం కూడా ఏర్పాటుచేయబడింది. ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం అమ్మవారి కుంకుమ పూజలు ఘనంగా జరుపబడుతుండగా, భక్తులంతా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. దేవాలయ అధ్యక్షులు: కొమ్మన పట్టాభిరామ్ కమిటీ సభ్యులు: అబిమల్ల నర్సయ్య, వనమాల యాదగిరి, రవీంద్ర చారి, వెంకటేశ్వర్లు గౌడ్, నరేందర్, మల్లయ్య, భాస్కర్, శ్రీను, సుజాత, ప్రేమలత, నలిని, లక్ష్మి, పద్మ. ఈ మహోత్సవం విజయవంతం చేయడానికి దేవాలయ కమిటీ సభ్యులు ఎంతో శ్రద్ధతో ఏర్పాట్లు చేస్తున్నారు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరుతున్నారు.

## కూరెళ్ళ గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ అందించిన కీ శే ఇరుకుల్లా రామలింగయ్య కుమారులు






**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో చనిపోయిన వ్యక్తులను దహన సంస్కారాలు లేటైన వ్యక్తులశవం కరావు కాకుండా భద్రపరచనీకి శవ పేటికను ప్రజల సౌకర్యార్థం కోసం కీర్తిశేషులు ఇరుకుల్లా రామలింగయ్య జ్ఞాపకార్థం కోసం వారి కుమారులు ఇరుకుల్ల వెంకన్న గుప్తా, శ్రీనివాస్ గుప్తా, రాంబాబు గుప్తాలు గ్రామపంచాయతీకి శవ పేఠికను గురువారం రోజు ఇప్పించినారు. అందుకు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సంతోష్ కుమార్ పంచాయితీ సెక్రెటరీ విగ్నేష్ గ్రామ పెద్దలు తాజా మాజీ వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాష బోయిన సత్యనారాయణ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్ సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకన్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కూరెల్ల రమేష్ సిపిఎం నాయకులు భాష బోయిన రాములు ఆవన గంటి సోమయ్య కాంగ్రెస్ నాయకులు ఎండీ మౌలానా భాషబోయిన ఎల్లయ్య గణగాని శ్రీను సుదగాని లక్ష్మయ్య యాట కృష్ణారెడ్డి ఉప్పల నరసింహ జంజిరాల సోమయ్య తుమ్మలగూడెం రంగయ్య టిఆర్ఎస్ నాయకులు మోతే యాదిరెడ్డి గడ్డం అశోక్ నెమ్మాని భిక్షం పుట్ట నర్సిరెడ్డి బిజెపి నాయకులు కప్పల బాలయ్యల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీఆర్ పై చేసిన ఆరోపణలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

-బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షురాలు నాయిని శశికళ నర్సింహారెడ్డి




**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షురాలు నాయిని శశికళ నర్సింహారెడ్డి వారి నివాస గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండించారు . మచ్చలేని నాయకుడు మాజీ మంత్రి కేటిఆర్ అని అన్నారు . అధికారంలో ఉన్నామని ఏది మాట్లాడిన చెల్లుబాటు అయితుంది అని మాట్లాడితే ఊరుకునేది లేదు అని అన్నారు . కేటిఆర్ పై చేసిన ఆరోపణలను వెంటనే వెనక్కి తీసుకోని మాజీ మంత్రి కేటిఆర్ కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు .

## కన్నాయిగూడెం పీహెచ్సీ లో ఘనంగా బతకమ్మ సంబరాలు



**తరంగాలు / కన్నాయిగూడెం**
మండలంలోని పీహెచ్సీ లో డాక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డిఎంహెచ్వో, ఐటిడిఎ ఏటూరు నగరం ఎంపీడీఓ, కన్నాయిగూడెం డాక్టర్ అభినవ్,హెల్త్ సూపర్ వైజర్, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్,ఆశ వర్కర్లు రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి, బతుకమ్మ ఉయ్యాల పాటలు పాడుతూ ఆటలు ఆడారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో ఖల్లె సత్తమ్మ అనారోగ్యంతో మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. యాదగిరిగుట్ట మండలం తాళ్ల గూడెం గ్రామంలో కసావు కిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే తాళ్లగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కసావు రాజయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యం నింపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య .

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI : TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# 42వ వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమం

**-ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన పరిశుభ్రతా కార్యక్రమం**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ 42వ వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పురపాలక అధికారులు, స్థానిక నాయకుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమగాని శ్రీనివాస్ వార్డు ఇంఛార్జిగా పాల్గొని, పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతపై ప్రజలను అవగాహన కల్పించారు. సోమగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రతి వ్యక్తికి సంబంధించి ఉండాల్సిన ఒక ముఖ్య బాధ్యత. తమ పరిసరాలను పరిశుద్ధంగా ఉంచుకోవడం వలన కేవలం మన ఊరు మాత్రమే కాకుండా, మన ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. నీళ్లు నిల్వ ఉండకుండా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వలన డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు దూరంగా ఉంటాయి. ప్రతి ఒక్కరూ ఈ విషయాలను గమనించి, పరిశుభ్రతను తమ జీవితాల్లో భాగంగా చేసుకోవాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వార్డు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు తమ పరిసరాలను శుభ్రపరచడంలో ముందుకు వచ్చి స్వచ్ఛభారత్ లో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో పరిశుభ్రతపై మరింత అవగాహన కలగడం, ప్రజల్లో చైతన్యం పెరగడం జరిగిందని కార్యసాధకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: స్థానిక ప్రజాప్రతినిధులు, శ్రేణి కార్యకర్తలు, సామాన్య ప్రజలు. ప్రధాన ప్రయోజనాలు: పరిశుభ్రత వలన వ్యాధులు తగ్గిపోవడం, ఆరోగ్యకరమైన జీవన విధానం పెంపొందించడం, సామాజిక పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం.

# యూనిటీ ఫార్మసీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ శివారులో గల రాయగిరి లోగల యూనిటీ ఫార్మసీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలతో కళాశాలకు ఆటపాటలతో సందడి చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలతో బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. విద్యార్థినిలు సంప్రాదాయ దుస్తులు ధరించి రంగురంగుల బతుకమ్మలను కళాత్మకంగా పేర్చి విద్యార్థినులు మహిళా అధ్యాపకులు ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ఎస్ సరిత ఏవో సునీత ఏ ప్రియాంక అనిత పారిజాత దివ్య అమూల్య ఉమా శ్వేత సాహితి రెడ్డి నాగరాజు అహ్మద్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతులకు కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-కోవత్తులతో అమరులకు నివాళ్ళు**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో లకిమ్ పూర్ ఘటనలో అమరులైన రైతులకు రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి కోవొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోరాట సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు. అమరులైన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని అన్నారు. ఆ చట్టాలను పుర్తిగా రద్దుచేయాలన్నారు. హామీలు అమలు అయ్యేంత వరకు రైతు ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, సత్యనారాయణ రావు, గోవింద్ రెడ్డి, కోటిరెడ్డి,రామకృష్ణ, రాజేష్, లింగా నాయక్, బాషా తదితరులు పాల్గొన్నారు.

# మాక్ టెస్ట్ లో శ్రీ రత్న విద్యార్థికి మొదటి ర్యాంక్



**తరంగాలు/సంగెం**
మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన శ్రీరత్న పాఠశాలలో నిర్వహించిన నవోదయ మాక్ టెస్ట్ లో అదే పాఠశాలకు సంబంధించిన ముస్కు దివ్య మొదటి ర్యాంకు సాధించిందని పాఠశాల ప్రిన్సిపల్ కరస్పాండెంట్ మచ్చిక వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం శ్రీ రత్న విద్యాలయంలో పోషాల భద్రయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవోదయ మాక్ టెస్ట్ కు మండలంలోని పల్లార్గూడ గ్రామానికి చెందిన విధాత పాఠశాల, నోటరీ డాం పాఠశాల కు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు 45 మంది పరీక్షకు హాజరుకాగా అందులో విధాత పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు సాత్విక్, శ్రీకర్ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచారు. మొదటి, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శ్రీ రత్న విద్యాలయ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ ప్రిన్సిపల్ మచ్చిక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాక్ టెస్ట్ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు ఎంతో ప్రతిభ కనబరిచారని నవోదయ పరీక్షకు ఇంకా సమయం ఉన్నందున ఈ టెస్టులో చేసిన పొరపాట్లు తిరిగి పునరావృతం కాకుండా సరిచేసుకొని నవోదయ ఎంట్రన్స్ లో సీట్లు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విధాత పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మణ్, గాయపు రాజిరెడ్డి ఉపాధ్యాయినిలలో శ్రీరత్న వైస్ ప్రిన్సిపల్ వనజ, స్రవంతి, మంజుల, సునీత, అనిత, రమ్యశ్రీ, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటా

**-మాజీ చల్లా ధర్మారెడ్డి..**



**తరంగాలు/సంగెం**
కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారిని ఆదుకుంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం సంగెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల నాయకులు కోడూరు సదయ్య తండ్రి కోడూరు మల్లయ్య మంగళవారం రోజు మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం మల్లయ్య కుటుంబ సభ్యులను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. అనంతరం వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి మల్లయ్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఇటీవలే మృతిచెందిన బిట్ల రాజేశ్వర్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులుపసునూరి సారంగపాణి, సంగెం మాజీ సర్పంచ్ గుండేటి బాబు, మన్సుద్ అలీ, సదానందం,మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ గుర్రం మల్లేష్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన టీజేయూ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన గుర్రం మల్లేష్ కి భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డ్ వచ్చిన శుభ సందర్భంగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు . ఈ సందర్భంగా మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ , జర్నలిస్ట్ సంఘంలో పనిచేస్తూ , చేనేత సహకార సంఘం డైరెక్టర్ గా వివిధ హోదాల్లో బాధ్యతగా పనిచేస్తున్న గుర్రం మల్లేష్ కి ఈ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు .

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి...



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ: బాపట్ల జిల్లాలోని చిన్న గంజాం గ్రామానికి చెందిన షేక్ ఉస్మాన్ అలీ 37 సం.లు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ముస్లిం కుటుంబానికి చెందిన ఉస్మాన్ అలీ గత వారం రోజులుగా తుంగపాడు శివారు సంగెం డైరీ వద్ద కూలి పనులు చేస్తూ, మిగతా నలుగురు వ్యక్తులతో కలిసి అక్కడే తాత్కాలిక షెల్టర్‌లో నివసించేవాడు. మృతుడు మద్యానికి బానిసగా మారి, గత 4 రోజులుగా గడపడం, తాగుడు అలవాట్లతో బాగా మద్యాన్ని సేవిస్తూ, భోజనం చేయకుండా ఉన్నట్లు సహచరులు తెలిపారు. నిన్న 02-10-2024 ఉదయం సుమారు 9 గంటలకు ఇంటికి వెళ్తున్నానని చెప్పి, డైరీ ప్రాంగణం నుండి వెళ్లిపోయాడు. గురువారం 03-10-2024 మధ్యాహ్నం సుమారు 12 గంటలకు సామ్యా తండాకు చెందిన సురేశ్ అనే వ్యక్తి రహదారి పక్కన ఉన్న బీడు భూమిలో, మద్యం క్వార్టర్ బాటిల్, చెప్పులు పక్కన ఉన్న స్థితిలో ఉస్మాన్ అలీ మృతదేహాన్ని కనుగొన్నాడు. ఈ విషయాన్ని మిగతా కూలీలకు తెలియజేయగా, వారు అక్కడికి వెళ్లి పరిశీలించారు. సంఘటనపై గ్రామస్తుడు చుండి సురేశ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేయబడింది. శవాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మిర్యాలగూడకు పంపినట్లు పోలీసు అధికారులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కొడుకులు ఉన్నారు బాష 14 సం.లు మరియు సల్మాన్ 12 సం.లు, భార్య మోహ్రీన్, వీరు గత 2 సంవత్సరాల క్రితం మృతుడిని వదిలి వెళ్లిపోయి వేరుగా నివసిస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు పేర్కొన్నారు.- పి. లోకేష్, సబ్-ఇన్‌స్పెక్టర్, మిర్యాలగూడ రూరల్

# బునాదిగాని కాలువ పనులను వెంటనే పూర్తి చేయాలి

**-సిపిఐ డిమాండ్**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
బునాదిగాని కాలువ పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐదు మండలాలకార్యదర్శుల, జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మండలం,మోత్కూరు, మోటకొండూరు,వలిగొండ,అడ్డగూడూరు మండలాల్లో బునాది కాల్వ పనుల ద్వారా త్రాగు సాగునీరు అందేలాబునాదికాలువలో పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఆనాడు రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2005లో వారు ప్రారంభించి కాల్వ ఎస్టిమేషన్ ప్రకారం14 కోట్లు కేటాయించారు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడినంక రీ ఎస్టిమేషన్ వేసి 71 కోట్లు ప్రకటించి అందులో 31 కోట్లు విడుదల చేసినారు అందుకు పూర్తి కాకుండానిలిచిపోయింది బునాది కాలువ పనులకు 269 కోట్ల నిధులతో పనులు పూర్తికావని,400 కోట్ల వరకు బునాది కాల్వ పనులకు నిధులు పెంచాలనికోరారు. ఆత్మకూరు సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,బోడ సుదర్శన్, కుస్మని హరిచంద్ర, వలిగొండ మండల కార్యదర్శి పోలేపాకయాదయ్య, మోటకొండూరు మండల సహ కారదర్శి ఆలేటి బాలరాజు, జిల్లా మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు గుర్రం రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగకు ఊరికి వెళ్లే వారికి దొంగతనాల నివారణకు పోలీసుల విజ్ఞప్తి




**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
దసరా పండగ సెలవులకు ఊరు వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు,వెండి, ఆభరణాలు, డబ్బులు,బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలని,లేదంటే ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సెలవుల్లో బయటకు వెళున్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్ ఏర్పాటు చేసుకోవడం మంచిదని తెలిపారు. మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉన్న తాళాలు అమర్చుకోవడం ఉత్తమమని,తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలి ప్రజలను కోరారు.

## బీసీ యువజన సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా ఈర్ల రాజు....

**-దేగల శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేసిన ఈర్ల రాజు..**



తరంగాలు/ నర్సంపేట ఆర్సీ : వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం చంద్రయ్యపల్లె గ్రామానికి చెందిన ఈర్ల రాజు ను బీసీ యువజన సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి గా నియమిస్తున్నట్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు మాట్లాడుతూ నామీద నమ్మకంతో నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ నన్ను గుర్తించి యువజన సంఘం జిల్లా కార్యదర్శి గా నియమించిన డ్యాగల శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నీల సుధాకర్, దుగ్గొండి మండల నాయకులు కొలిపాక సుధాకర్, కోల అజయ్, రాజేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట పట్టణ ఎస్సై రవికుమార్ ను కలిసిన బిజెపి నాయకులు





తరంగాలు/నర్సంపేట ఆర్సీ :- నర్సంపేట పట్టణ నూతన ఎస్సై గా పదవి బాధ్యతలు చేపట్టిన రవికుమార్ ను బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్సై కి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణ ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ. శాంతి భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. నర్సంపేట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శిలు కొంపెల్లి రాజేందర్, గూడూరు సందీప్ ఉపాధ్యక్షులు ఠాకూర్ శివ ఇంజన్ సింగ్ వల్లజి నరేందర్, ఠాకూర్ విజయ్ సింగ్, వరంగంటి రాజ్ కుమార్, సోషల్ మీడియా పట్టణ ఇంచార్జ్ సామల ప్రవీణ్ కుమార్, ఓబిసి మోర్చా అధ్యక్షులు తౌటం నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు పనులను పరిశీలించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



తరంగాలు/ నర్సంపేట ఆర్సీ : నెక్కొండ మండలంలోని వెంకటాపురం,తోపనపల్లి గ్రామాల మధ్య ఉన్న లోలెవెల్ కాజ్వే కల్వర్టు గత వర్షాలకు దెబ్బతినడంతో లోలెవెల్ కాజ్వేని సందర్శించడం తో పాటు కాజ్ వే కల్వర్ట్ మరమ్మతు పనులను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాజ్ వే కల్వర్టు మరమ్మత్తు పనులను పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి,నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్ట్ ఎ జీ పి అడ్వకేట్ బండి శివకుమార్, మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్,బీసీ సెల్ మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,నర్సంపేట నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :- నెక్కొండ పట్టణానికి చెందిన బొజ్జ ఉమా - విక్రమ్ దంపతుల కుమార్తె సిపాల - శ్రీకాంత్ రెడ్డి వివాహ వేడుకకు నర్సంపేట నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి,మెట్టు నర్సింహా రెడ్డి. కొల్లి రాంచంద్రారెడ్డి,కొల్లి కృష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



తరంగాలు/సంగెం మండలం తీగరాజు పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజా గ్రంథాలయమును పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి , రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి రియాజ్ కలసి ప్రారంభించారు. అనంతరం రైతు వేదిక ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా గ్రంథాలయాలు ప్రతి గ్రామంలో అవసరమని, గ్రంథాలయాల ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు.ప్రస్తుతం గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయాల ఏర్పాటుకు ఒక గదిని కేటాయించాలన్నారు. నిరుద్యోగులకు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రంథాలయాలను గ్రామాలలో ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకోసం గ్రామంలోని ఎన్నారైలు, ప్రభుత్వ ఉద్యోగులు ముందుకు వచ్చేలాప్రోత్సహించాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రంథాలయాలను పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. గ్రంథాలయాలకు వస్తున్న పన్నులను ప్రజా గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలనీ, గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేస్తానని, ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తానని అన్నారు. తీగరాజు పల్లి ప్రజా గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని, గ్రంథాలయంలో అవసరమైన పుస్తకాలను సమకూర్చితానని తెలిపారు. గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న గ్రంథాలయాలను గ్రామ ప్రజలు, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ సంఘం నియోజకవర్గ ఇన్చార్జిగా జన్ను రవి



తరంగాలు / నర్సంపేట ఆర్సీ : నర్సంపేట మండలంలోని పాతమాగ్దుపురం గ్రామానికి చెందిన దళిత ,తెలంగాణ ఉద్యమ నాయకుడు జన్ను రవి తెలంగాణ అంబేద్కర్ సంఘం నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జిగా ఎన్నికాంయ్యారు.శుక్రవారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్ రవి కి నియామక పత్రాన్ని అందజేశారు.నర్సంపేట డివిజన్ తో పాటు వరంగల్ జిల్లా కో కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర , జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.బడుగు,బల హీన,వెనుకబడిన తరగతుల ప్రజల కొరకు వారి హక్కుల ఆత్మగౌరాల కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా లక్ష్యాలను సాధించేందుకు ఉద్యమ పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు అశోక్ శ్రీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ పట్టణంలోని రజాల్ పెట్, సలార్ తండ, లలో జరుగుతున్న డిజిటల్ ఫ్యామిలీ సర్వే ను పరిశీలించిన,

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,**



మహబూబాబాద్ - తరంగాలు మహబూబాబాద్ పట్టణం రజాల్ పెట్, సలార్ తండా, దంతాలపల్లి రామవరం, మరిపెడ పట్టణం,14, వార్డు, లలో డిజిటల్ సర్వే జరుగుతుంది, ఇంటింటికి తిరిగి ప్రత్యేక బృందాలు సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఒకరికి ఒక డిజిటల్ ఐడి, మొత్తం ఫ్యామిలీ కి డిజిటల్ ఐడి, ద్వారా పూర్తిగా డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని అన్నారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం పక్కాగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారులను ,ప్రత్యేక బృందాలను కలెక్టర్ ఆదేశించారు,మహబూబాబాద్ పట్టణంలో జరిగిన సర్వే లో స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఖమ్మం కలెక్టరేట్ లో వైభవంగా బతుకమ్మ వేడుకలు



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : బతుకమ్మ సంబరాల్లో భాగంగా గురువారం రెండోరోజు కలెక్టరేట్ లో నిర్వహించిన అటుకుల బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ పాల్గొని ఉద్యోగులు,జిల్లా అధికారులతో కలిసి బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఎస్సీ, ఎస్టీ, బి.సి.,మైనారిటీ తదితర సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అటుకుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మ లు పేర్చి ఆడుతూ,పాడుతూ తెలంగాణ సంస్కృతి చాటి చెప్పే విధంగా వైభవంగా వేడుకలు జరిపారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,పెద్ద ఎత్తున ఉద్యోగులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందచేసిన ఎమ్మెల్యే మురళి నాయక్**



తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం: హైదరాబాదులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ కలిశారు.ఈ సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రానికి ఎంపీడీవో కార్యాలయాన్ని ఎమ్మార్వో కార్యాలయాన్ని పోలీస్ స్టేషన్ ను తక్షణమే మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని కోరారు.ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులో లేక ఇనుగుర్తి మండల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి కి ఎమ్మెల్యే వివరించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,మహబూబాబాద్ జిల్లా మాజీ యూత్ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబం వివరాలు సేకరించాలి

**-అధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టాలి**

**-ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలట్ సర్వేను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : జిల్లాలో గురువారం నుండి పైలట్ సర్వే క్రింద చేపడుతున్న తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం కలెక్టర్,రఘునాధపాలెం మండలం రాములు తాండ గ్రామ పంచాయతీ లో చేపడుతున్న సర్వే ను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు.సర్వే లో భాగంగా కుటుంబం నుండి సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫోటోను కలెక్టర్ స్వయంగా మొబైల్ చేతపట్టి తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని కుటుంబాలకు ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి పైలట్ సర్వే క్రింద నియోజకవర్గంలో 2 ప్రాంతాలు,ఒకటి పట్టణ,రెండోది గ్రామీణ ప్రాంతంలో ఎంచుకొని చేపడుతున్నట్లు తెలిపారు.కుటుంబంలో పెద్ద మహిళను కుటుంబ పెద్దగా చూపెట్టాలని తెలిపారు.ప్రతి కుటుంబానికి ఒక ఐడి, కుటుంబం లో ఉన్న ప్రతి సభ్యునికి ఒక్కో ఐడి ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాల సేకరణలో ఆధార్ తప్పనిసరిగా ఉండాలన్నారు.ఒక రాష్ట్రం,ఒక కార్డ్ క్రింద రాష్ట్రంలో కుటుంబ గుర్తింపు కార్డుగా ఉంటుందని తెలిపారు.అధికారులకు వివరాలు అందించి,సర్వే కు సహకరించాలని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా రఘునాధపాలెం మండల ఎంపిడిఓ అశోక్ కుమార్,తహసీల్దార్ లూథర్ విల్సన్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో విడో బేబీ కుటుంబానికి 50 కేజీల బియ్యం సహాయం

-ప్రతి నెల 25 కేజీల బియ్యం పంపిణీ

-నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** యాస బేబీ భర్త దశదినకర్మలు రేపు అశ్వాపురంలో జరుగుతున్నాయి. యాస బేబీ భద్రాచల ప్రాంతానికి చెందినవారు.వారి భర్త దశదినకర్మలకుగాను 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగినది.అలాగే ప్రతినెలా 25 కేజీల బియ్యం వారి కుటుంబానికి ఇస్తామని చెప్పడం జరిగింది సఖి జాతీయ మహిళా మండలి లో పనిచేస్తున్న సోదరీమణుల కుటుంబంలో ఏ ఆపద వచ్చిన సఖి జాతీయ మహిళా మండలి ఆదుకుంటుందని,ఏ కష్టం వచ్చినా నష్టం వచ్చిన కుటుంబ పెద్దవలె వారి కష్టాలు తీర్చి వారికి వెన్నుదన్నుగా నిలబడుతుందని నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.సఖి జాతీయ మహిళా మండలి పేదవారిని, వృద్ధులను, అనాథ బాల బాలికల ను ఆదుకుంటుందని నరాల సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ సెక్రటరీ పూజారి జ్యోతి, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జన్నా స్వర్ణలత,జిల్లా జాయింట్ సెక్రటరీ గైని లక్ష్మీబాయి,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ యాశం, ఈశ్వరమ్మ,స్టేట్ జాయింట్ సెక్రటరీ కుంజా రమాదేవి,స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమరం సత్యవతి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ భూక్యా హేమలత, జిల్లా కమిటీ సభ్యురాలు జమున తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ను కలిసిన ఆర్టీఐ కమిటీ



**తరంగాలు /హైదరాబాద్:** బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, బీసీ కమిషన్ మెంబర్ తిరుమలగిరి సురేందర్ లను ఖైరతాబాద్ లోని వారి ఆఫీసులో ఆర్టిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సమాచార హక్కు చట్టాన్ని బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని బీసీ కమిషన్ చైర్మన్ ని కోరారు. అక్టోబర్ నెల చివరలో నిర్వహించే ఆర్టీఐ ఆవిర్భావ వేడుకలకు మరియు అవగాహన సదస్సుకు హాజరుకావాలని ఆహ్వానించారు.రాష్ట్రంలో ప్రజలకు, విద్యార్థులకు ఆర్టిఐ అవగాహన సదస్సులు పెట్టి ప్రజలను మరింత చైతన్యవంతులను చేయాలని, దీనికి మీ సహాయ సహకారాలు కావాలని విన్నవించారు. దీనికి ఆయన ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పెట్టడం ప్రజలకు ఆర్టీఐ గురించి వివరించే కార్యక్రమం పెట్టడం చాలా బాగుంటుందని ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆర్టీఐ బృందం ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 2 రోజుల్లో డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్


-డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** డీఎస్సీ పరీక్షలో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ రెండు రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక రోటరీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో డీఎస్సీ అభ్యర్థుల వెరిఫికేషన్ కోసం 14 బృందాలను ఏర్పాటు చేశామని, ఇందులో ఎస్.జి.టి. పోస్టుల అభ్యర్థుల కోసం 8 బృందాలు,ఎస్.ఏ.పోస్టుల అభ్యర్థుల కోసం 6 బృందాలు ఏర్పాటు ఆయన చేసినట్లు తెలిపారు.డీఎస్సీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం 1:3రేషియోలో అభ్యర్థులను ఎంపిక చేసిందని, ఖమ్మం జిల్లా పరిధిలో ఎస్.జి.టి.508,స్కూల్ అసిస్టెంట్లు 855,ఎల్.పి.49,పీఈటి లు 30 మంది మొత్తం 1442 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని,వీరి సర్టిఫికెట్లను అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేసి 2 రోజులలో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ,మండల విద్యాధికారి శ్రీనివాసరావు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

-ఎస్ బి ఐ టి సంస్థల అధినేత ఆర్జేసి కృష్ణ




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం** ఇటీవల సంభవించిన వరదల కారణం గా సర్వస్వం కోల్పోయిన మున్నూరు కాపు కులస్తుల కు తన ఆధ్వర్యం లో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ సమకూర్చి న నిత్యావసర వస్తువులను మున్నూరు కాపు సంఘం ప్రముఖులు గుండాల కృష్ణ గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.మున్నూరు కాపు కులస్తులు బీసీ కులాల వారిని కూడా కలుపుకొని కులస్తుల అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు.సమస్యలతో వచ్చే కులస్తుల కు అండగా నిలవాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ చైతన్యం పెంపొందించుకుని సామాజికంగా,రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు.అదేవిధంగా ఎదురయ్యే అసమానతలను ఎదురించి ముందడుగు వేయాలని అన్నారు.కులబాంధవులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు.కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ మెంతుల శ్రీశైలం,కార్పొరేటర్లు తోట గోవిందమ్మరామారావు, మాటేటి అరుణనాగేశ్వర రావు,బి ఆర్ ఎస్ నాయకులు కనకం భద్రయ్య,కనకం జనార్ధన్,బి ఆర్ ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాటే టి కిరణ్,యర్రా అప్పారావు,బిజెపి నాయకులు జంగిలి రమణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే పిడిఎస్యు 50 వసంతాల సభను జయప్రదం చేయండి

-పూర్వ పిడిఎస్యు నాయకులు జనార్దన్ రాజ్,సోమారపు ఐలయ్య




**తరంగాలు న్యూస్ -తొర్రూర్** పిడిఎస్యు తొర్రూర్ డివిజన్ కార్యదర్శి గొడిశాల మనోజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జనార్దన్ రాజ్,ఐలయ్య మాట్లాడుతూ అక్టోబర్ 4వ తారీఖున మహబూబాద్ జిల్లా కేంద్రంలోని ఐటిడిఏ భవన్ లో జరిగే పిడిఎస్యు 50 వసంతాల సభను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.జార్జిరెడ్డి ఉద్యమ స్ఫూర్తితో విద్యార్థుల పక్షాన,పీడిత తాడిత ప్రజల పక్షాన నిలబడి నేటికీ 50 వసంతాలు పూర్తిచేసుకుని పరలోత్సవ జరుపుకుంటున్న సందర్భంగా నేటి సభలో విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ పిడిఎస్యు నాయకులు నారాయణ ,ఉమా తదితర నాయకులు పాల్గొన్నారు


## బంగారు మైసమ్మ తల్లిని దర్శించుకున్న

-సిద్దు యువసేన



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ మటూర్ గ్రామంలో ఉన్న బంగారు మైసమ్మ తల్లి ఆలయంలో ఇటీవల సిద్దు యువసేన మిర్యాలగూడ సభ్యులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సిద్దు యువసేన ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కృపతో జనాలు సుఖసంతోషాలతో జీవించాలని, పాడి పంటలు విస్తారంగా పండాలని, ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా పూజలు చేశారు.ఈ సందర్భంగా సిద్దు యువసేన ప్రతినిధులు మాట్లాడుతూ, "బంగారు మైసమ్మ తల్లి దీవెనలు అందరిపైన ఉండాలని, అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నాను. ఈ ప్రాంత ప్రజలకు మంచి పంటలు, ఆర్థిక సిరులు చేకూరాలని ప్రార్థించాం" అని చెప్పారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో సిద్దు యువసేన సభ్యులు పాల్గొని అమ్మవారికి తమ విధేయతను చాటుకున్నారు.

## వైభవంగా దుర్గామాత ప్రతిష్టాపన




**తరంగాలు/ఉమ్మడి ఆదిలాబాద్ ప్రతినిధి:** మంచిర్యాల జిల్లా మందమరి మండలం ఆదిల్పేట్ గ్రామంలో ఆదిలక్ష్మి వైభవ శాలిని అఖిలాండేశ్వరి బ్రహ్మ పరమేశ్వరి అయినటువంటి దుర్గామాత ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరిగింది.ఈ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఆదిల్పేట్ లో ఉన్న భక్తులు మాట్లాడుతూ మేము ఎంతో కాలం నుంచి దుర్గామాతను పూజిస్తూ..మా గ్రామంలో ప్రతిష్టిస్తూ ఆ తల్లి యొక్క ఆశీర్వాదాలు, ఆమె ఆశీస్సులు అందుకుంటూ మేము ఆమె భక్తులుగా ఆ చల్లని తల్లి ఆశీస్సులు అందుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా చల్లగా ఉంచి సౌభాగ్యాలు కలిగించమని ఆ తల్లిని వేడుకుంటున్నామని తెలిపారు.

## డైల్ 100 కి సెప్టెంబర్ నెలలో 5,511 కాల్స్ పోలిస్ కమీషనర్ సునీల్ దత్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** సమాజంలో పెరిగిపోయిన నేర ప్రవృత్తి నేపథ్యంలో ప్రజల ధన మాన ప్రాణాల రక్షణ్ ధ్యేయంగా ఏర్పాటైన డైయిల్-100 కు సెప్టెంబర్-2024 నెలలో 5,511 కాల్స్ వచ్చాయని వీటిపై 81 ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేశామని, వీటిలో మహిళలపై వేధింపులు 2, దొంగతనాలు 9,సాధారణ ఘాతలు 26,యాక్సిడెంట్లు 11, అనుమానస్పద మరణాలు 10,ఇతర 23 అని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఐపీఎస్ ఒక ప్రకటనలో కేసులు తెలిపారు.కొంత మంది వ్యక్తులు డయల్ 100 పై అవగాహన లేకపోవటం వలన ఫేక్ కాల్స్ చేస్తున్నారని,అలా చేయవద్దని,అత్యవసర పరిస్థితిలలో మాత్రమే డైల్ 100 కు ఫోన్ చేసి పోలీస్ వారి సహాయం అన్ని వేళ్ళలలో 24x7 పొందవచ్చునని తెలిపారు.

## మృతురాలి భౌతిక దేహానికి నివాళులు అర్పించిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి...



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-** ఈరోజు నెక్కొండ బీసీ కాలనీ వాస్తవ్యులు అవురుపెల్లి వీరలక్ష్మి.మరణించగా మృతదేహనికి పూల మాల వేసి నివాళులు అర్పించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి. ఈ కార్యక్రమం లో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్. ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ. రామరాపు రాము. తదితరులు పాల్గొన్నారు...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన బొజ్జ విక్రమ్ - ఉమ.కుమార్తె సిఫాల - శ్రీకాంత్ రెడ్డి వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు నెక్కొండ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, నెక్కొండ మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, లాయర్ షేక్ అబ్దుల్ నబీ,సూరం రాజి రెడ్డి,మల్రెడ్డి కోటి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వీల్ చైర్ పంపిణి చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్..



**తరంగాలు/ ఉమ్మడి ఆదిలాబాద్ ప్రతినిధి:** అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్న దేవాపూర్ కు చెందిన ఠాకూర్ దుర్గాప్రసాద్ కు కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ తన క్యాంపు కార్యాలయంలో వీల్ చైర్ ను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.పేదల పెన్నిధి గడ్డం వినోద్ ఎప్పుడు అండగా వుంటారని,ముఖ్యంగా మానసిక వికలాంగులకు అంగవైకల్యం ఉన్న వారికి నేను ఉన్నానని ఎమ్మెల్యే భరోసా కల్పిస్తున్నారు.

## డిజిటల్ సర్వే కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి...**




**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-** 18 వ వార్డు ఆర్యవైశ్య సమాధి దగ్గర కుటుంబ డిజిటల్ సర్వే కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దొంతి మాధవ రెడ్డి హాజరై జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ఎమ్మార్వో, మున్సిపాలిటీ కమిషనర్, వరంగల్ జిల్లా ఓబీసీ చైర్మన్ తిరుపతి,టి పి సి సభ్యులు పెండం రాము, తక్కలపల్లి రవీందర్ రావు, పోల్ వేముల సాంబయ్య గౌడ్,కౌన్సిలర్ ఎలగంటి విజయ్, కుమార్. చింతల సాంబ రెడ్డి,మార్కెట్ చైర్మన్ పాలై శ్రీనివాస్,గంధం నాగేందర్ టౌన్ అధ్యక్షులు బత్తిని రాజేందర్,అధ్యక్షులు నూనె పద్మ,ములకల వినోద సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిళ్ళ దొంగను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ పోలీసులు,

**-10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం. వాటి విలువ: 4,30,000/-**





**తరంగాలు -మహబూబాబాద్** గురువారం ఉదయం మహబూబాబాద్ టౌన్ ఎస్ హెచ్ ఓ పెండ్యాల దేవేందర్ ఆదేశాల మేరకు, ఎస్ ఐ బి .విజయ్ కుమార్ వారి సిబ్బందితో మహబూబాబాద్, సాలార తండ శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పై కురవి నుండి వస్తూ, పోలీస్ వారిని చూసి బండిని రోడ్ పక్కకు పడివేసి, పారిపోతుండగా అతన్ని గమనించిన పోలీసులు వెంటపడి పట్టుకొని విచారించగా తన పేరు ధరావత్ భావ్ సింగ్ తండ్రి:భద్రు, వయసు:27సం.లు, కులం:లంబాడ, వృత్తి:కూలి, గ్రామం: ధరావత్ తండ, ం నారాయణపూర్, కురవి మండలం, మహబూబాబాద్ జిల్లా అని చెప్పి తను గత కొద్ది నెలల నుండి మహాబుబాబాద్ ప్రబుత్వ హాస్పిట్ లో, నెహ్రూ సెంటర్ లో, కురవి వీరబద్ర స్వామి గుడి వద్ద మరియు చుట్టు పక్కల తాళం వేసిన 10 మోటార్ సైకల్ లను దొంగిలించి, వాటిలో 6 మోటార్ సైకిల్ లను తక్కువ ధరకు అమ్ముకున్నాడు. ఇంకా తన వద్ద 4 మోటార్ సైకిల్ లు ఉన్నాయి. ఇట్టి నిందుతుని నుండి మోటార్ సైకిల్ లను కొన్న 6 గురు వ్యక్తులను కూడా అరెస్ట్ చేయనైనది. సదరు నిందుతున్ని భార్య గత కొన్ని నెలల క్రితం వదిలి పెట్టి పోయినందున, ఈ పని చేయకుండా, దొంగతనాలకు అలువాటుపడి బైక్ లను దొంగతనం చేసి, వాటిని అమ్మి వచ్చే డబ్బులతో త్రాగి జల్సాలు చేస్తున్నాడు.

**పోలీస్ వారి హెచ్చరిక**

దొంగల నుండి లేక కొత్త వ్యక్తుల నుండి లేక అపరచితులనుండి తక్కువ ధరకు మోటార్ సైకిల్ వస్తున్నాయి అని దురాశ తో ఎవరైనా దొంగ వస్తువులను కొనుగోలు చేస్తే వారి పై చట్ట రిత్య చర్య తిసుకోనబడును. ఈ కేసులో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ సీఐ, ఎస్.ఐ మరియు సిబ్బందిని రివార్డ్ లతో అభినందించనైనది.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**-అడవిదేవులపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో మధ్యాహ్నం12 గంటల నుండి సాయంత్రం 05 గంటల వరకు విద్యుత్ నిలిపివేయబడును.**

**-విద్యుత్ గృహ,వాణిజ్య వినియోగదారులు,రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలి...**

**-అడవిదేవులపల్లి విద్యుత్ శాఖ ఎఈ ఎల్. శ్రీను...**





**తరంగలు /అడవిదేవులపల్లి** అడవిదేవులపల్లి సబ్ స్టేషన్ లో సత్రశాల ఫీడర్ కొరకు కొత్త బ్రేకర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున నేడు (శుక్రవారం)మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 05 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని అడవిదేవులపల్లి విద్యుత్ శాఖ ఎఈ ఎల్. శ్రీను గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అడవిదేవులపల్లి సబ్ స్టేషన్ పరిధిలోగల అడవిదేవులపల్లి, ఉల్సాయపాలెం, ముది మాణిక్యం, గొనియా తండా, చాంప్లా వస్త్రం తండా, జీలకర్ర కుంట తండా,హేము తండా, తాటి చెట్టు తండాతండా , వీర్లపాలెం గ్రామాలకు సప్లై నిలిపివేయబడుతుందని, విద్యుత్ అంతరాయానికి పై గ్రామాల పరిధిలో ఉన్న విద్యుత్ గృహ,వాణిజ్య వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారి ఎల్ శ్రీను కోరారు.

# ఉచిత చేపల పంపిణీ ఒక వరం

**-మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం**

**-గ్రామాల్లో చేప పిల్లల పంపిణీ పండగ వాతావరణంలో జరగాలి**

**-మత్స్యకారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం...**

**-వరంగల్లోని ఉర్సు రంగసముద్రంలో అట్టహాసంగా ఉచిత చేపల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన**

**-రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ....**





**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** మత్స్యకార కుటుంబాలలో సిరులు కురవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ,పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన 100 శాతం పై రాయితీతో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తో కలసి మంత్రి లాంఛనంగా ప్రారంభించివరంగల్ పట్టణంలోని ఉర్సు రంగ సముద్రంలో చెరువులో చేపలను వదిలారు.ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ మత్స్యకారులకు ఉచిత చేపల పంపిణీ ఒక వరమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో వెలుగు నింపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా చెరువుల్లో చేప పిల్లల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. చేప పిల్లల పంపిణీ గ్రామాల్లో పండగ వాతావరణం లో జరగాలని సూచించారు.ఈ ఏడాది భారీ వర్షాలకు చెరువులు నీటి వనరులన్నీ జలకల సంతరించుకున్నందున మత్స్యకారుల కుటుంబాలు సిరులు కురవాలని ఆకాంక్షించారు.చేపలను పంపిణీ చేయడమే కాకుండా ఆ చేపలను పట్టుకునేందుకు మత్స్యకారులకు వలలు తెప్పలు, ఇవ్వడంతోపాటు చేపలను నిల్వ చేసుకునేందుకు ఐస్ బాక్సులు వాటిని విక్రయించేందుకు ద్విచక్ర, ఫోర్ వీలర్ వాహనాలు సైతం రాయితీపై మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్రం ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహించడంలో భాగంగా మత్స్య సంపదపై దృష్టి సారించగా, కేంద్ర ప్రభుత్వం కూడా మత్స్య సంపద పెంపొందించేందుకు పలు ప్రోత్సాహకాలు అందజేస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద పలు రకాలుగా మత్స్య సంపద పెంపొందించేందుకు ఎస్సీ ఎస్టీ, జనరల్, సామాజిక వర్గాలకు రాయితీపై ప్రోత్సాహకాలను అందజేస్తుందని, ఆయా పథకాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలన్నారు. రంగసముద్రంలో ఉన్న గుర్రపు డెక్కపిచ్చి చెట్లను తొలగించి చెరువును శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

2024- 25 సంవత్సరానికి జిల్లాలోని 707 చెరువులు మరి ఒక రిజర్వాయర్లలో 194.127 లక్షల చేప పిల్లలు 100 శాతం సబ్సిడీపై పంపిణీ చేయుటకు ప్రణాళిక సిద్ధం చేసి నెల రోజుల్లోగా 100 శాతం పంపిణీ చేయుటకు అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వరంగల్ పట్టణంలోని రంగసముద్రం చెరువులో 50 హెక్టార్ల నీటి విస్తీర్ణం కలిగి ఉన్న చెరువులో ఉచితంగా సరఫరా చేయడంలో భాగంగా నిబంధనల మేరకు 50 శాతం చేప పిల్లలను పంపిణీ చేశామని, అందులో 10 వేలు బొచ్చే రకం ,12500 రోహురకం, 2500 మెరిగే రకం మొత్తం 25 వేల చేప పిల్లలను చెరువులో వదలడం జరిగిందన్నారు.ఉర్సు మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో 79 మంది సభ్యులు ఉన్నారని గత సంవత్సరం 40 టన్నుల చేపల దిగుబడి రాగా సంఘానికి 20 లక్షల ఆదాయం సమకూరిందన్నారు. అదేవిధంగా 100 శాతం సబ్సిడీపై నాలుగు చెరువులలో 12.14 లక్షల రొయ్య పిల్లలను పంపిణీ చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, చింతాకుల అనిల్, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగమణి, సంబంధిత అధికారులు మత్స్య సంఘాల సభ్యులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీల ఐక్య వేదిక లైవ్ స్టేట్ అడిషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా బానోత్ రవీందర్ నాయక్



**తరంగాలు ప్రతినిధి/ హనుమకొండ :** లంబాడీల ఐక్య వేదిక లైవ్ స్టేట్ అడిషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా బానోత్ రవీందర్ నాయక్ నియమించడం జరిగింది.ఈ సందర్భంగా బానోత్ రవీందర్ మాట్లాడుతూ నాకు సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్,స్టేట్ చీఫ్ కోఆర్డినేటర్ గుగులోతు రమేష్ నాయక్, లంబాడీల ఐక్య వేదిక లైవ్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ లావుడియా రాజు నాయక్,వీరస్వామి స్టేట్ నాయకులకు, జిల్లా నాయకులకు, మండల నాయకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో స్టేట్ లెవెల్ లో ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడం చాలా సంతోషకరమైన విషయమని మా బంజారా ముద్దుబిడ్డలకు ఎలాంటి సమస్యలు ఉన్న ముందుండి పరిష్కారం చేస్తానని, ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చినా నేను సంఘం తరఫున ముందుండి ఆ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని రవీందర్ నాయక్ తెలిపారు.ముఖ్యంగా డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, గుగులోత్ రమేష్ నాయక్, లావుడియా రాజు నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## డిజిటల్ స్మార్ట్ కార్డుల పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-** డిజిటల్ స్మార్ట్ కార్డు కార్యక్రమాన్ని నాయకులు అధికారులు’ విజయవంతం చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట పట్టణం 18 వ డివిజన్లో డిజిటల్ స్మార్ట్ కార్డ్ పైలెట్ ప్రాజెక్టు ను నర్సంపేట శాసనసభ్యులు మాధవరెడ్డి. ప్రారంభించారు.ఈ సందర్భంగా’ మాట్లాడుతూ గతంలో ఆధార్ కార్డు,రేషన్ కార్డ్,ఓటర్ ఐడి కార్డ్ లాగా కాకుండా అన్నిటిని కలిపి ఒక్కటే స్మార్ట్ కార్డుగా కుటుంబ డిజిటల్ కార్డ్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని,అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలకు దృష్టికి తీసుకువెళ్లి చైతన్య పరచాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, తాహసిల్దార్ రాజకుమార్,కమిషనర్ జొన్న, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్,మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్,మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు ఎలకంటి విజయకుమార్.మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి





-అన్ని జిల్లాల కలెక్టర్ల ను ఆదేశించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ...

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** ధాన్యం సేకరణ ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.గురువారం హైదరాబాద్ సచివాలయం నుండి రాష్ట్ర పౌర సరఫరాలు శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి వానాకాలం ధాన్యం కొనుగోలుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలక్టర్లతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 60.73 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని,1.47 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉన్నదని 7 వేలకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉన్నట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ధాన్యం సేకరణ కోసం ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం కొనుగోలు కేంద్రాల పెంపు కోసం ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి 500 బోనస్ ఇస్తుందని కాబట్టి సన్న రకం, దొడ్డు రకాలకు వేరు వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి కోనుగోలు కేంద్రానికి క్రమ సంఖ్య కేటాయించాలని పేర్కొన్నారు. క్రమ సంఖ్య కేటాయించడం వల్ల ఎక్కడైనా అవకతవకలు జరిగితే సులువుగా గుర్తించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. దొడ్డు రకాలను సన్న రకాల్లో కలపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గన్ని బ్యాగులపై కొనుగోలు కేంద్రాల సీరియల్ నెంబర్స్ తప్పని సరిగా వ్రాయాలని ఆదేశించారు. ఏదేని తప్పు జరిగితే గుర్తించడానికి అనువుగా ఉంటుందని తదుపరి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. తరుగు, తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్ని బ్యాగుల కొరత లేకుండా ముందస్తుగా జిల్లాలకు ఎన్ని అవసరం ఉంటాయో అంచనాలతో సిద్ధం కావాలని తెలిపారు.అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్స్,మాయిచ్చర్స్, తూకపు యంత్రాలు తదితర పరికరాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదిస్తూ కార్యచరణ రూపొందించుకోవాలని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం నిలువ లేకుండా కేటాయించిన. మిల్లులకు ఎప్పటికప్పుడు రవాణా చేసేందుకు వాహనాలు కొరత లేకుండా చూడాలని అన్నారు. నిల్వ ఉంచడం వల్ల అకాల వర్షాలకు తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొనుగోలులోదొడ్డు, సన్న రకం ధాన్యాలను వేరు వేరుగా నిల్వ చేయాలని తెలిపారు. ప్రతి రోజు కలక్టర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని ఏదేని సమస్య వస్తే తక్షణమే ప్రభుత్వం దృష్టికి తేవాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలోను, అన్ని కలెక్టర్ కార్యాలయాల్లోను 24 గంటల పని చేయు విధంగా కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సన్న రకం ధాన్యానికి 500 బోనస్ ఇస్తునందున పక్క రాష్ట్రాల నుండి ధాన్యం వచ్చే అవకాశం ఉందని అంతర్రాష్ట్ర చెక్ పోస్టు లు ఏర్పాటు చేసి పటిష్ఠ తనిఖీలు చేపట్టాలని అన్నారు.వ్యవసాయ, పౌర సరఫరాల అధికారులను సమన్వయం చేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ టీములు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వాతావరణ సమాచారం 6 గంటల ముందే రైతులకు తెలియజేయాలని అన్నారు.62 వేల టీచర్ల భర్తీకి అన్ని జిల్లా లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను కొనసాగుతుందని ఈ నెల 5 వరకు వేరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. దసరా పండుగకు ముందే అక్టోబర్ 9 2024 వ తేదీన ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు జారీ చేస్తామని అన్నారు.సర్టిఫికెట్స్ వేరిఫికేషన్ కు ఇంకా 2 రోజులు మాత్రమే సమయం ఉన్నందున వేగవంతం చేయాలని అన్నారు. ఈ ప్రక్రియను 10 ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఏదేని సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, కలక్టర్ లు మంచిగా పని చేసి అటు రైతులకు, ఇటు డీఎస్సీ అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేస్తే రాష్ట్రానికి మంచి పేరు వస్తుందని ఆయన స్పష్టం చేశారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల పైన ముఖ్యమంత్రి ఆదేశాలు, సూచనల తూచ తప్పకుండా పాటిస్తూ , ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ప్రభుత్వ నిర్దేశించిన నియమనిబంధనలు పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సవాలును నిరూపిస్తే రాజకీయాల నుండి నేను తప్పుకుంటా...






-నిరూపించకుంటే మీరు తప్పుకుంటారా...

-తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పై మంత్రి కొండ సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యల పై లేబర్ కాలనీ జంక్షన్ లో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతు మంత్రి కొండా సురేఖ కేటీఆర్ పై ఇలా అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు, నువ్వు చేసిన సవాలును నిరూపిస్తావా లేదా తక్షణమే క్షమాపణ చెప్పుతావా, వరంగల్ జిల్లా అంటే రాణి రుద్రమదేవి పౌరుషం అలాంటి రాణి రుద్రమదేవి ఏలిన గడ్డ వరంగల్ పరువు ప్రతిష్ట ను దిగజారుస్తున్నారు.మీరు చేసిన సవాలును మీరు నిరూపిస్తే నేను శాశ్వతంగా రాజకీయాలకు దూరంగా ఉంటాను,సవాలును నిరూపించకపోతే మీరు రాజకీయాలకు దూరం అవుతారా! అని అన్నారు.ఒక ఉన్నత్త కుటుంబానికి చెందిన నాగార్జున కుటుంబాన్ని అవమానపర్చడం సమాంజాసమా, ఒక ఆడపిల్ల జీవితం గురించి అనుచిత వ్యాఖ్యలు చేసి ఇలా రోడ్డు మీద వేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోకుండా హైడ్రా అని కొత్త డ్రామా తెర మీదకు తెచ్చి పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటుంది. కేటీఆర్ పై చేసిన వ్యాఖ్యలు తక్షణమే వెనుకకు తీసుకోవాలి లేని యెడల ఇంకా తీవ్రమైన నిరసనలు ఎదురుకుంటారు అని నరేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మారుపల్ల రవి మరియు మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ డిజిటల్ కార్డుల జారీ ప్రారంభం



**ఆమనగల్లు తరంగాలు** అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా, మరింత సమర్థవంతంగా అమలు చేయడానికే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. వన్ స్టేట్ - వన్ కార్డు ఆలోచనతో చేపట్టిన ఈ బహుళ ప్రయోజన కార్డుల జారీ ప్రక్రియను ప్రజలంతా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. విఠాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పనకు సంబంధించిన సర్వే పత్రాలను ఎమ్మెల్యే లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, రైతు బీమా, రైతు భరోసా, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ వంటి పథకాలకు సంబంధించిన వివరాలు 30 శాఖలు 30 రకాలుగా సేకరించడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని, ఇకపై అర్హులైన వారందరూ ఒకే కార్డు ద్వారా ఈ సేవలు పొందడానికి వీలుగా ఫ్యామిలీ డిజిటల్ కార్డులు అందజేస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు ఆర్డీవో అనంతరెడ్డి, ఎంఆర్ఓ లలిత, మున్సిపల్ కమిషనర్ వసంత, కేవన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా,మండల పార్టీ అధ్యక్షుడు జగన్, మున్సిపల్ అధ్యక్షుడు మానయ్య, కృష్ణ నాయక్, ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా కార్యదర్శి ఫరీద్, శ్రీశైలం, శ్రీకాంత్, వెంకట్ రెడ్డి పర్వతాలు, ఖాదర్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# శివాని పార్థివ దేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి నివాళి



**తరంగాలు ప్రతినిధి /రాయపర్తి:** రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు,మాజీ సర్పంచ్ గుగులోత్ సోమ్లా నాయక్ కూతురు శివాని మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న మాజీమంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు శివాని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు బిల్లా సుదీర్ రెడ్డి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగుకుమార్ గౌడ్, పాక్స్ చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, ఐతే రాంచందర్, భాషాబోయిన సుధాకర్, చెందు రాము,గ్రామ మాజీ సర్పంచ్ కర్ర సరితా రవీందర్ రెడ్డి, శ్యామ్ రామ్, సత్యనారాయణ రావు,పులి సోమయ్య,దేశబోయిన ఉపేందర్, కొమ్ము రాజు, మహేష్,కొమ్ము కుమార్, తదితరులు పాల్గొన్నారు మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలిగించోద్దు...

-తోపుడు బండ్లు,వాహనదారులకు హెచ్చరికలు జారీ చేసిన మిర్యాలగూడ టూ టౌన్ పియస్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి :** మిర్యాలగూడ టూ టౌన్ పియస్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున, ట్రాఫిక్ సిబ్బంది, టూ టౌన్ పియస్ సిబ్బంది తో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్ లో తోపుడు బండ్లతో రోడ్లన్నీ సగం వరకు ఆక్రమణలతో నిండిపోవడంతో వాహనదారులు, పాదాచారులు రోడ్డుపై వెళ్లడానికి వీలులేకుండా ఉంటుందని పోలీసుల దృష్టికి రావడంతో గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్న తోపుడు బండ్ల ను పక్కకు జరిపించారు. ముఖ్యంగా దుకాణాల ముందు ఇష్టారాజ్యంగా వాహనాలు నిలబడంతో ఇబ్బందులు ప్రజలకు ఎదురవుతున్నట్లు తెలుసుకున్న పోలీసులు దుకాణదారులను హెచ్చరించారు. పద్ధతి మార్చుకోకుంటే కేసులు నమోదు చేస్తామని తెలిపారు . అంతే కాకుండా సాగర్ రోడ్ లో ఆటోలు ఇష్టా రీతిన నిలపడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మా దృష్టికి వచ్చినదని, ఆటొలను కూడా క్రమపద్ధతిలో తిరగని యెడల చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి

-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** పోలీస్ అధికారులు అప్పగించిన పనుల్లో రాణించాలంటే వృత్తిలో నైపుణ్యం సాధించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు తెలిపారు. జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ప్రారంభించారు. జోనల్ పరిధిలో వరంగల్ కమిషనరేట్, ఖమ్మం, మహబూబాబాద్,భద్రాద్రి కోత్తగూడెం జిల్లాలకు చెందిన అధికారులు,సిబ్బంది పాల్గోంటున్న డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ డ్యూటీ మీట్ నందు పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి అధికారులు, సిబ్బందికి డ్యూటీ మీట్ ద్వారా తమ ప్రతిభ కనబర్చడం జరుగుతుంది. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్,హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్,, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటో మరియు వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్విహించబడుతాయి.ఈ పోటీల్లో విభాగాల వారిగా రాణించిన ఇద్దరి చోప్పున ఈ నెలలో హైదరాబాద్‌లో నిర్వహించబడే రాష్ట్ర స్థాయి ప్రథమ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలకు ఎంపిక చేయబడుతుంది.ఈ పోటీలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ పోలీస్ అధికారులు వృత్తినైపుణ్యం సాధించడం ద్వారా, నేరస్థులను త్వరితగతిన గుర్తించడంతో పాటు, ప్రజలకు సత్వరమే న్యాయం అందించగలమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవితో పాటు, జోనల్‌కు చెందిన ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్ధన్నపేట ఎస్ఐ గా భూక్య చందర్ బాధ్యతల స్వీకరణ



**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట :**
వర్ధన్నపేట పోలీసుస్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా భూక్య చందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## కుల సంఘాలకు కాంగ్రెస్ పాలనలోనే ఆత్మ గౌరవం

**-24 కుల సంఘాలకు 107 లక్షల ప్రొసీడింగ్స్ అందజేత**



**కల్వకుర్తి తరంగాలు**
కుల సంఘాలకు కాంగ్రెస్ పాలనలోనే ఆత్మగౌరవం దక్కిందని మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ అన్నారు. గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణంలోని 24 కుల సంఘాల భవనాలకు కాంపౌండ్ వాల్, సిసి రోడ్, పనులకు ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి (ఎస్ డి ఎఫ్ ) స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద పట్టణంలోని 24 కుల సంఘాలకు వివిధ పనుల అభివృద్ధి కోసం 107 లక్షల రూపాయలను నిధులు మంజూరు చేశారని ఆయన తెలిపారు. అసంపూర్తిగా మిగిలి ఉన్న పనుల కోసం ఉర్దూఘర్ ఫంక్షన్ హాల్ కు రూ.5 లక్షలు ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఇంద్రానగర్ కు రూ.5 లక్షలు మందుల సంఘం భవనానికి రూ. 4 లక్షలు బుడగ జంగాల కమ్యూనిటీ భవనానికి రూ.4 లక్షలు యాదవ సంఘానికి రూ. 5 లక్షలు క్రిస్టియన్ కమ్యూనిటీ కాంపౌండ్ వాల్ కోసం రూ. 5 లక్షలు ఎస్టి కమ్యూనిటీ కి 5 లక్షలు భగీరథ కమ్యూనిటీకి రూ.5 లక్షలు మేదర సంఘానికి రూ 5 లక్షలు రజక సంఘానికి ఐదు లక్షలు శాలివాహన సంఘానికి రూ 5 లక్షలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శానిటేషన్ పనులకు రూ ఐదు లక్షలు పద్మశాలి కమ్యూనిటీకి రూ. ఐదు లక్షలు హమాలి సంఘానికి రూ.4 లక్షలు విశ్వబ్రాహ్మణ సంఘానికి రూ.5 లక్షలు బీసీ కమ్యూనిటీ భవనానికి రూ.5 లక్షలు, కురువ సంఘానికి రూ.5 లక్షలు, గాంధీనగర్ హమాలి భవనానికి రూ.2 లక్షలు, ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి రూ.2 లక్షలు, యాదవ కమ్యూనిటీ భవనానికి రూ.2 లక్షలు, సంజాపూర్ బస్ స్టేలర్ కు రూ.5 లక్షలు జెపి నగర్ ఎస్టి కమ్యూనిటీ భవనానికి రూ .5 లక్షలు, భగత్ సింగ్ తండా నుంచి రామ్ నగర్ తండా వరకు రోడ్డు పనుల కోసం 10 లక్షలు, చొప్పున 107 లక్షలు నిధుల సంబంధించి ప్రొసీడింగ్ కాఫీలను ఆయా సంఘ

## జామియా మస్జీద్ ఎన్నికల తేదీని ప్రకటించాలని ముస్లిం నాయకుల వినతి

**ఆమనగల్లు తరంగాలు**



జామియా మస్జీద్ ఎన్నికల తేదీని ప్రకటించాలని కోరుతూ గురువారం ముస్లిం నాయకులు జామియా మస్జీద్ ఇమామ్ అబ్దుల్ వాహేద్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మాట్లాడుతూ, పాత కమిటీ సమయం పూర్తయినందున నూతన కమిటీ కొరకు ఎన్నికల తేదీని ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఖలీల్, మహ్మద్ అల్తాఫ్, మహ్మద్ మహబూబ్, సయ్యద్ షరీఫ్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ ఫారుక్, మహ్మద్ రఫిక్, అబ్దుల్ కలిమ్, యంఏ అజీమ్, మహ్మద్ హనీఫ్, అక్బర్, అప్సర్, యంఏ హాఫిజ్, అసద్, అహ్మద్, అక్బర్, మూసా, ముస్తఫా, జహీర్, యండి జహంగీర్, ఫిర్దోజ్, మహ్మద్ నిరంజన్, ఫర్దిన్, షోయేబ్, సోహెల్, రియాజ్, హాజీ బాబా, షఫీ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# మూసి పై కేటీఆర్ రెండు నాలుకల ధోరణి

**-టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
మూసీ నది ప్రక్షాలనకై కెటిఆర్ రెండు నాలుకల ధోరణి ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ అన్నారు. గురువారం ఐనవోలులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటిఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నపుడు ఆయన అధ్యక్షతన నానక్ రామ్ గూడలోని హైదరాబాద్ గ్రోత్ కారిడర్ ఆఫీస్ లో జనవరి నెల 2022 సంవత్సరంలో అప్పటి మూసీ రివర్ డెవలప్ మెంట్ చైర్మన్ సుధీర్ రెడ్డి, స్పెషల్ సిఎస్ అరవింద్ కుమార్,ఎంఆర్ డీసీఎల్ ఎండీ ఐపిఎస్ అధికారి విశ్వజిత్ కంపాటి, ఆర్డివోలు వెంకటేశ్వర్లు,చంద్ర కళ,మాలతిలతో రివ్యూ మీటింగ్ పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు...?ఆ మీటింగ్ లో మూసీనది యొక్క బఫర్ జోన్ నిర్ధారించుటకు ఎడమవైపు 55 కి.మీ కుడి వైపు 55 కి.మీ.హద్దులు నిర్ధారించాలని ఆదేశించింది వాస్తవం కాదా అని కేటీఆర్ ను ప్రశ్నించారు.కేవలం తాగు, సాగునీరు కోసం అనంతగిరి కొండల్లో పుట్టి మిర్యాలగూడలోని నడికుడ దగ్గర కృష్ణా నదిలో కలిసే మూసీనది ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజల కు సాగు,తాగు నీరుకు ఉపయోగపడి మూసీ నది నగర పరిధిలో కలుషితమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాలన కార్యక్రమం చేబడితే కేటీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఒక లాగా, అధికారం లేనప్పుడు ప్రజలను రెచ్చగొట్టడం ఆయన నీతి మాలిన రాజకీయానికి నిదర్శనం కాదా అని అన్నారు.మూసీనది గురించి అవగాహన లేక పోవడం వలన కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఉస్మాన్ సాగర్ , హిమాయత్ సాగర్ మూసీ, ఈసాల కలయికే బాపు గాట్ సంగమం. ఈ రెండు జలాశయాలు కలుషితం కాకుడదని 84 గ్రామాల్లో క్యాచ్ మెంట్ ఏరియాను నిర్ధారిస్తూ 1996లో 111 జీవోను అప్పటి ప్రభుత్వం తీసుకువచ్చింది.కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడు ప్రకృతి సహజసిద్ధ సంపదను ధ్వంసం చేసి ఇష్టానుసారంగా ధన దాహానికి కక్కుర్తి పడి జోన్లను మార్చి విచ్చల విడిగా అనుమతులు ఇచ్చింది మీరు కాదా కేటీఆర్? అధికారం ఉన్నప్పుడు ఇష్టం రాజ్యాంగా వ్యవహరించి అధికారం కోల్పోయేసరికి అంధకారంలో వ్యవహరిస్తున్నావా? ఘనమైన చరిత్ర కలిగిన మూసీనది దాదాపు 240 కిలోమీటర్లు ప్రవహిస్తుంది కాబట్టి ఇది కలుషితానికి గురికాకుండ పటిష్ట చర్యల్లో భాగంగానే రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళనకు చేయాలని కృతనిశ్చయంతో ఉన్నారు.కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా నే మూసీపై విమర్శలు చేస్తున్నారు.మూసీనది నిర్వాసితులకు మెరుగైన నష్ట పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.

# అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తాం.

**-సంబంధిత అధికారులు రోడ్ల పనులను త్వరితగతిగా పూర్తి చేయాలి.**
**-సొంత ఇంటి కలను నెరవేరుస్తాం:**
**-మంత్రి దనసరి అనసూయ సీతక్క...**





**తరంగాలు ప్రతినిధి/ములుగు:**
రానున్న కొద్ది కాలంలోనే జిల్లాలోని అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని,ఆయా శాఖల అధికారులు మంజూరైన రోడ్ల పనులను త్వరత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం ములుగు మండలంలోని జంగాలపల్లి క్రాస్ నుండి ఎరుకల వాడ వరకు 80 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్డు పనులను మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. లఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పంచాయతీరాజ్, ఐటీడీఏ, ఆర్ అండ్ బి శాఖల ద్వారా దాదాపు 140 కోట్ల రూపాయలతో రోడ్డు పనులను చేపట్టడం జరుగుతుందని, 30 సంవత్సరాల గ్రామీణ ప్రాంతాల ప్రజల కల నెరవేరబోతున్నదని అన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టిన రోడ్డు పనులను రెండు మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా చొరవ చూపాలని, ఇటీవలనే 33 కోట్ల రూపాయలతో జంగాలపల్లి నుండి అంకన్నగూడెం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధికి ఎక్కడంతో పాటు యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ, లక్నవరం సరస్సు లాంటి ప్రాంతాలకు జాతీయ రహదారితో అనుసంధానం చేస్తూ రోడ్డు వెడల్పు కార్యక్రమాలను చేపట్టబోతున్నామని స్పష్టం చేశారు.అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరికి రోడ్డుతో అవసరం ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ములుగు నియోజకవర్గానికి గతంలో 3 వేల 500 వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నిరుపేదలకు అధిక మొత్తంలో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఉద్దేశంతో 5000 ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, రానున్న రోజులలో ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.త్వరలో నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ పేరుతో నిర్మించే ఇంట్లో నిర్మాణ పనులను పూర్తిచేసి సొంత ఇంటి కలలు నెరవేరుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొనగాని యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలు..

**-గౌడ కుటుంబాలలో వెలుగులు నింపుతున్న బొనగాని యాదగిరి గౌడ్ కలకాలం నిండా నూరేళ్లు వర్ధిల్లాలి..**
**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ..**









**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలు హనుమకొండ లోని ఆయన నివాసంలో గౌడ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ గౌడ కులస్తుల సంక్షేమమే తన ధ్యేయంగా నిరంతరం గౌడ జాతి అభ్యునతి కోసం పాటు పడుతున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసుడు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో బొనగాని యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేక్ కట్ చేసి, పుష్పగుచ్చాలు అందించి,శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అనునిత్యం గౌడ కులస్తుల సమస్యల సాధన కోసం కృషి చేస్తూ, తాడిచెట్టు పైనుంచి పడి గాయాల పాలైన మరియు మృతి చెందిన గీత కార్మికుల కుటుంబాలను ఆదుకుంటూ గౌడ కుటుంబాలలో వెలుగులు నింపుతున్న బొనగాని యాదగిరి గౌడ్ కలకాలం నిండా నూరేళ్లు వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల భరత్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నారగొని కుమారస్వామి గౌడ్, రాష్ట్ర సెక్రటరీ బయ్యాగోని కుమారస్వామి గౌడ్, పర్కలా సమ్మయ్య గౌడ్,తెలంగాణ గౌడ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మాటూరి రవీందర్ గౌడ్, ఎరుకొండ పవన్ గౌడ్, చింత రమేష్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నాగపూరి రాజయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి దూలం రాజేందర్ గౌడ్, తీగల రాజ్ కుమార్ గౌడ్,జై గౌడ ఉద్యమం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మార్క రవి గౌడ్, గ్రేటర్ వరంగల్ గోపా అధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు చిర్ర అశోక్ గౌడ్, కాజిపేట మండల అధ్యక్షులు నర్మెట వేణు గోపాల్ గౌడ్, హనుమకొండ జిల్లా జేఏసీ అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతి కుమార్, శ్రీనగర్ కాలనీ వాస్తవ్యులు హంస రెడ్డి, బండారి మురలీధర్, బూర శ్రీధర్ గౌడ్, కృష్ణ గౌడ్, రాకేష్, సాయి , గౌడ సంఘాల జేఏసీ నాయకులు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర మరియు జిల్లా కమిటీ నాయకులు, వివిధ గౌడ సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు, గోపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం







- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడింది
- ఏకకాలంలో రుణమాఫీ కార్యచరణ మొదలెట్టింది
- అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేసి తీరుతాం
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క







**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలో అభివృద్ధి పనుల ప్రారంభించడానికి గురువారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఎంపి కడియం కావ్య కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధ్యక్షతన శంకుస్థాపనకు విచ్చేశారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటారు. అనంతరం టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఆధ్వర్యంలో పిఎసిఎస్ నూతన భవనం, 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం పనులను ప్రారంభించారు. అనంతరం పర్వతగిరి మండల పరిధిలోని కొంకపాక నుంచి షాపూర్ వరకు 2 కోట్ల రూపాయలతో రోడ్డు పనులు, కొంకపాక నుంచి జమాల్ పురం వయా వడ్లకొండ చెరువు వరకు 2 కోట్ల 57 లక్షలతో రోడ్డు పనులు, జమాల్ పురం నుంచి వడ్లకొండ 2 కోట్ల 40 లక్షల రూపాయలతో రోడ్డు పనులు, పిఆర్ రోడ్డు నుంచి చింతకుంట తండా వరకు 2 కోట్ల రూపాయలు రోడ్డు పనులు, అనంతారం నుంచి నల్లబెల్లి వరకు 70 లక్షల రూపాయలతో రోడ్డు పనులు, అనంతారం గ్రామం నుంచి లోహిత వరకు 1 కోటి 80 లక్షల రూపాయలతో వేసే రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క మాట్లాడుతూ దేశ చరిత్రలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని, రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క తెలిపారు. ప్రజల ఆశీస్సులతో అధికారంలో వచ్చాక 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేసిన సంగతి తెలిసిందే అన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేయడం ఇది మొదటిసారిగా వారు పేర్కొన్నారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కొంతమేరకు ఆగడం జరిగిందన్నారు. ఆధార్ కార్డు తప్పులు, బ్యాంకు వివరాలు సరిగా లేనటువంటి కారణాలతో సాంకేతిక ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ ఆగిపోయిన రైతులకు రుణమాఫీ చేసే బాధ్యత ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అర్హులైన రైతన్నలు రుణమాఫీ కార్యచరణ పై ఎలాంటి అనుమానాలకు గురికావద్దన్నారు. ఇది రైతు ప్రభుత్వం, రైతుల క్షేమం కోరే ప్రభుత్వమని చెప్పారు.

**-వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్య**

రైతు సంక్షేమనికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అన్నారు. రైతు పక్షపాతిగా పనిచేస్తున్న ప్రభుత్వమని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రతీ కుటుంబానికి త్వరలోనే డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి సమగ్ర ఆరోగ్య సమాచారం పొందుపర్చనున్నట్లు వివరించారు. మహిళా సంక్షేమనికి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టినట్లు చెప్పారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి మంజూరైందని, వెంటనే పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్కని కోరారు. పర్వతగిరి మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తాను పర్వతగిరి బిడ్డనేని తాను పుట్టి పెరిగింది పర్వతగిరి లోనేనని గుర్తు చేస్తారు. పర్వతగిరి అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**-టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసమే పనిచేస్తుందని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఏకకాలంలోనే రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ చేసి రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని నిరూపించుకుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని చెప్పారు. రైతులకు అందుబాటులో ఎరువులు విత్తనాలు లభ్యమయ్యే విధంగా ప్రస్తుతం గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపనకు చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. వ్యవసాయంపై దృష్టి పెట్టి, అందుబాటులోకి వ్యవసాయ సదుపాయాల్ని కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు**

పంచాయతీ రాజ్ శాఖ నుంచి 12 కోట్ల రూపాయల నిధులు కేటాయించి, వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి సీతక్కకి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం కట్టు బడి ఉండి, రాష్ట్రంలో ఒక్కొక్కటిగా 6 గ్యారంటీలను పేదలకు అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో పీహెచ్ సి ఆసుపత్రి ఉంది, మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా 30 పడకల ఆసుపత్రి మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపీ కావ్య కృషి చేయాలన్నారు. పర్వతగిరి గడ్డపై పుట్టి ఇటీవల పారిస్ ఒలంపిక్ పరుగు పందెంలో 3వ, స్థానం సాధించి, రాష్ట్రానికే కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చిన జీవంజీ దీప్తికి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కలంలోనే అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ బీజేపీ పార్టీల నాయకులు ఓర్వలేక మహిళల ప్రజా ప్రతినిధులని చూడకుండా అగౌరవపరుస్తున్నారు. ప్రతిపక్ష నాయకులారా మరల ఇలాంటివి పునరావృతమైతే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు, జాయింట్ కలెక్టర్ సంధ్య రాణి, డిసిఓ నిరజ, సొసైటీ చైర్మన్లు గొర్రె దేవేందర్, మనోజ్ గౌడ్, వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా, సొసైటీ డైరెక్టర్లు, జిల్లా, మండల నాయకులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రుల ప్రారంభం

**ఆమనగల్లు తరంగాలు**
శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రుల సందర్భంగా మొదటి రోజున అమ్మవారు బాలాత్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో కండె లింగయ్య, కండె సుమన్,రామ్మోహన్ ,రమేష్, నరసింహ, వాసా శ్రీనివాస్, అర్థం లక్ష్మయ్య,రమేష్, తేజ, మణికంఠ, నటరాజ్, యాదయ్య, సామల వెంకటేష్, పెండ్యాల నాగరాజు, నరసింహ, మండెం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి కొండా సురేఖ వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం.

**-జంగిలి యాదగిరి బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు**



**వెల్దండ తరంగాలు**
నాగచైతన్య సమంత విడిపోవడానికి ప్రధాన కారణం కేటీఆర్ అంటూ మంత్రి కొండా సురేఖ మాట్లాడడాని తీవ్రంగా ఖండిస్తున్నాం.కేవలం రాజకీయ కక్షతో, రాజకీయ ప్రయోజనాల కోసమే కేటీఆర్ పేరును కొండా సురేఖ వాడుకుంటున్నారన్నారు,ఒక బాధ్యత గల మంత్రి హోదాలో ఉండి సాటి మహిళ అని కూడా చూడకుండా తమ రాజకీయ స్వార్థం కోసం సాటి మహిళను అవమానించడం దురదృష్టకరం అని, ఒక మంత్రిగా కొండా సురేఖ తన మంత్రి హోదాను దుర్వినియోగం చేస్తూ ,ఎలాంటి సాక్షాదారాలు లేకుండా ఇలా అసత్య పూరిత వ్యాఖ్యలు, దురుద్దేశ పూరిత మాటలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.దీంతోపాటు అబద్దాలు, అసత్యాలు దురుద్దేశపూర్వకంగా మాట్లాడినందుకు వారికి క్షమాపణ చెప్పాలన్ని డిమాండ్ చేస్తున్నాం.

## తొలి రోజుపూజలు అందుకున్న దుర్గామాత



**యాచారం తరంగాలు**
శరన్నవరాత్రులు ప్రారంభమైనాయి. మేడిపల్లి హనుమాన్ దేవాలయం ప్రతిష్ఠించిన దుర్గామాత తొలి రోజు శ్రీ బాలా త్రిపురసుందరీగా అవతారంలో దుర్గమ్మవారు దర్శనమిచ్చారు. వేదపండితులు ప్రవీణ్ కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మేడిపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సమృద్ధిగా వర్షాలు కురువలని రైతులు పాడి పంటలతో ఆనందంగా వుండాలని అమ్మవారి ని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షులు ఆడాల మహేష్ తదితరులు పాల్గొన్నారు

## కాసం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో అపశృతి


**మహబూబాబాద్ తరంగాలు**
తొర్రూరు పట్టణ కేంద్రంలో కాసం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం లోఈరోజు ఉదయం అపశృతి చోటు చేసుకుంది.. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డిలు విచ్చేశారు. షాపింగ్ మాల్ ముందు ఏర్పాటు చేసిన సభా వేదికపై ఎక్కి అభివాదం చేస్తుండగా, జనం ఎక్కువ మంది వేదికపైకి ఎక్కడం తో ఒక్కసారిగా స్టేజి కుప్ప కూలిపోయింది, దీంతో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డికి తీవ్ర గాయాలు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సినీనటి ప్రియాంక మోహన్ మరియు పాలకుర్తి నియోజక వర్గకాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సి రెడ్డి.లకు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ హాస్పిటల్ కుతరలించారు..

## అమ్మ వారి కరుణ అందరిపైన ఉండాలి

**-ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**పాలమూరు తరంగాలు**
అమ్మ వారి కరుణ అందరిపైన ఉండాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. దేవీ నవరాత్రులు పురస్కరించుకుని ఈ రోజు సాయంత్రం అంబా భవానీ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామయ్య బౌలి, టిడి గుట్ట, మార్కెట్ వద్ద ప్రతిష్టించనున్న దుర్గా మాత విగ్రహాలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కౌన్సిలర్లు జాజి మొగ్గ నర్సింహులు, ఖాజా పాషా, బాండేకర్ విశ్వనాథ్, రాకేష్ రాజేష్ , బాలాజీ, రాజు , జేపీ రమేష్, ఏర్పుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# తంగాన్ని ఉప్పొంగించే వీరుడు కావాలా..

## తారక్ దేవర బ్లాక్ బస్టర్ ప్రోమో

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్‌రోల్‌లో నటించిన చిత్రం దేవర . కొరటాల శివ దర్శకత్వం వహించిన దేవర రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. ప్రపంచవ్యాప్తంగా విడుదలైన చాలా సెంటర్లలో బ్లాక్ బస్టర్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ బ్లాక్ బస్టర్ దేవర ప్రోమోను విడుదల చేశారు.జాన్వీకపూర్ హొయలుపోతూ.. అందాలు ఆరబోస్తూ తంగాన్ని ఉప్పొంగించే వీరుడు కావాలా.. అంటూ చెప్పే సంభాషణలతో షురూ అయింది ప్రోమో. సముద్రంలో దేవర గ్యాంగ్ చేస్తున్న సవారి, ఆయుధాల కోసం జరిగే పోరు, దేవర ఫ్యామిలీ ఎమోషనల్ సీన్లతో సాగుతున్న ప్రోమో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటించగా.. ప్రకాశ్ రాజ్, మలయాళ యాక్టర్ షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కించారు.

# అంత క్యూట్ గా చూడకు క్రష్మిక.!

## కుర్ర హృదయాలకు హార్ట్ హార్ట్ ఎటాకే..

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రస్తుతం ఫుల్ జోష్ మీదుంది. బ్యాక్ టూ బ్యాక్ పాన్ ఇండియా చిత్రాలతో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న ఈ బ్యూటీ. ఇప్పుడు చేతినిండా సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడిపేస్తుంది. హిందీ, తెలుగు, తమిళంలో వరుస సినిమాలు చేస్తూ అటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఛలో సినిమాతో టాలీవుడ్ లోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తుంది.పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ గా మారింది రష్మిక మందన్న.సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా ఓ పోస్ట్ షేర్ చేసింది. నా జీవితంలోకి వచ్చినందుకు చాలా థాంక్స్ అంటూ ఓ పోస్ట్ షేర్ చేసింది.ఇక రష్మిక లేటేస్ట్ లుక్ చూసి మంత్రముగ్దులవుతున్నారు నెటిజన్స్. ప్రస్తుతం రష్మిక శారీ ఫొటోస్ చూసి కుర్రకారు వావ్ అంటున్నారు.ఇకపోతే.. విజయ్ దేవరకొండ , రష్మిక రిలేషన్ లో ఉన్నారంటూ చాలా రోజులుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అలాగే ఈ ఇద్దరూ ఎంగేజ్మెంట్ కూడా చేసుకోబోతున్నారంటూ కూడా వార్తలు వచ్చాయి.






# వరుణ్ తేజ్ ‘మట్కా’ టీజర్ డేట్ కన్‌ఫర్మ్

మెగా హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం ఒక సాలిడ్ హిట్ కోసం వెయిట్ చేస్తున్న విషయం తెలిసిందే. 2019లో ఆయన నటించిన గద్దలకొండ గణేష్ తర్వాత వచ్చిన గని, F3, గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్ చిత్రాలలో ఒక్క సినిమా కూడా హిట్ కాలేదంటే హిట్ కోసం వరుణ్ ఎంత కరువులో ఉన్నాడో చెప్పుకోవచ్చు. అయితే వరుణ్ తేజ్ ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న పాన్ ఇండియా సినిమా మట్కా పైనే ఉన్నాయి. మట్కాతో హిట్ కొట్టి మళ్లీ ఫామ్‌లోకి రావాలని చూస్తున్నాడు ఈ మెగా హీరో.పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. తాజాగా టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ సినిమా టీజర్‌ను అక్టోబర్ 05న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఎక్స్ వేదికగా ప్రకటించింది. 1958-1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సంఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. ఇప్పటికే సగ భాగానికి పైగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.




# మీ రాజకీయాల కోసం నా పేరుని వాడుకోవడం ఆపేయండి..

## కొండా సురేఖ వ్యాఖ్యలపై రకుల్ ప్రీత్ సింగ్ ఫైర్

తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై బాలీవుడ్ నటి రకుల్ ప్రీత్ సింగ్ ఘాటుగా స్పందించింది. మీ రాజకీయాల కోసం తన పేరును ఇకనుంచి అయిన తీయడం మానేయాలంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టిందితెలంగాణ కాంగ్రెస్ మంత్రులు టాలీవుడ్ సినీ నటులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న విషయం తెలిసిందే. అక్కినేని ఫ్యామిలీతో పాటు టాలీవుడ్ నటి సమంత, బాలీవుడ్ నటి రకుల్ ప్రీత్ సింగ్‌లపై సంచలన ఆరోపణలు చేస్తున్నారు. ఇక ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే సమంతకు, నాగార్జునకు పలువురు మద్దతుగా నిలిచారు.ఈ కామెంట్స్‌పై టాలీవుడ్ సెలబ్రిటీలు చిరంజీవి, నాని, వెంకటేశ్, మంచు లక్ష్మి, సుధీర్ బాబు, శ్రీకాంత్ ఓదెలతోపాటు పలువురు స్పందించారు. ఇప్పుడు తాజాగా నటి రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఎక్స్ వేదికగా స్పందించింది. ప్రపంచవ్యాప్తంగా సృజనాత్మకతకి.. నైపుణ్యానికి తెలుగు సినిమా ఇండస్ట్రీని ప్రతీకగా చూస్తున్నారు. నేను ఈ ఇండస్ట్రీలో చాలా కాలం ప్రయానించాను ఇంకా అది కొనసాగిస్తున్నాను. ఇటువంటి ఇండస్ట్రీలో మహిళల గురించి నిరాధారమైన దుర్మార్గమైన పుకార్లు వినడం బాధాకరంగా ఉంది. మరి దారుణమైన విషయం ఏంటంటే అవి ఇంకొక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మహిళ నుండి వినడం ఇంకా మనసు విరిచేసేలా ఉంది. గౌరవం కోసం మనం నోరు తెరవకుండా ఉంటే దాన్ని మా బలహీనతగా చూస్తున్నారు నాకు రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేదు. రాజకీయాలకు సంబంధించిన వ్యక్తులతో కానీ పార్టీలతో కానీ నాకు ఎటువంటి సంబంధం లేదు. నా పేరు ని తప్పుడు ఆరోపణలతో మీ రాజకీయాల కోసం వాడుకోవడం ఆపేయండి. ఆర్టిస్టలను ఈ రాజకీయాల నుంచి దూరంగా ఉంచండి. రాజకీయ విమర్శల కోసం, న్యూస్ హెడ్‌లైన్‌ల కోసం అర్థం లేని కథల్లో మమ్మల్ని లాగకండి అంటూ రకుల్ చెప్పుకోచ్చింది

# నాని పక్కన కేజీఎఫ్ భామ

నాని నటిస్తున్న 32వ సినిమా ‘హిట్.. ద థర్డ్ కేస్’. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కేజీఎఫ్ భామ శ్రీనిధి శెట్టి నటిస్తోంది. సినిమాలో ఆమె పాత్రకు ఎంతో ప్రాధాన్యం ఉందని దర్శకుడు చెప్పారు. ప్రస్తుతం వైజాగ్‌లో జరుగుతున్న షూటింగ్‌లో శ్రీనిధి జాయిన్ అయింది. నాని, శ్రీనిధిపై కీలకమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. వచ్చే ఏడాది మే ఒకటిన విడుదలయ్యే ఈ సినిమాను ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com